తెలుగు దినపత్రిక

# సిరి

People's Voice వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

24-08-2026

సోమవారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 197

PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–



తెలుగు దినపత్రిక

www.siridaily.com

సిరి

People's Voice

RNI:TGTEL/26/A0381

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

epaper.siridaily.com

విలేకరులు కావలెను

ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.

99897 78881, 7702344303, 9440451575




# తెలంగాణ బీజేపీలో మిషన్ 2029 మంటలు

- కోర్ టీమ్‌లో డీకే అరుణకు దక్కని చోటు
- అధికారం లక్ష్యంగా బీజేపీ వ్యూహాలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య ప్రధాన పోరు
- అంతర్గత విభేదాలతో పార్టీకి ఎదురుదెబ్బ
- ఒంటరి పోరుపై నేతల్లో భిన్నాభిప్రాయాలు

**హైదరాబాద్, ఆగస్టు 24, సిరి న్యూస్:**

తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకోవడమే లక్ష్యంగా బీజేపీ జాతీయ నాయకత్వం 'మిషన్ 2029' పేరుతో కొత్త వ్యూహాత్మక బృందాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, రాష్ట్రానికి చెందిన కీలక నేతలకు అందులో తగిన ప్రాధాన్యం దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణకు కోర్ టీమ్‌లో చోటు దక్కకపోవడం పార్టీ వర్గాల్లో అసంతృప్తికి కారణమైంది. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య ప్రధాన రాజకీయ పోటీ కొనసాగుతుండగా, బీజేపీ క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో దూకుడు ప్రదర్శించలేకపోతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**డీకే అరుణకు దక్కని ప్రాధాన్యం**

తెలంగాణలో బలమైన ప్రజా మద్దతు ఉన్న నేతగా గుర్తింపు పొందిన డీకే అరుణకు మిషన్ 2029 బృందంలో చోటు లేకపోవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. 2019లో

మిగతా 2వ పేజీలో..

# తెలంగాణ అభివృద్ధికి ప్రవాసుల సహకారం

## ప్రపంచవ్యాప్తంగా 'తెలంగాణ రైజింగ్'ను ప్రచారం చేయాలి: రేవంత్‌రెడ్డి

- పెట్టుబడుల కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యం
- అభివృద్ధి, ఉపాధి అవకాశాలను ప్రవాసులకు వివరించిన సీఎం
- రాష్ట్ర పురోగతిలో ప్రవాసుల పాత్ర కీలకమని వ్యాఖ్య
- పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నాం: శ్రీధర్‌బాబు
- ప్రపంచ వేదికపై తెలంగాణను నిలబెట్టేందుకు కలిసి పనిచేద్దామని పిలుపు

2

### అనుమతి నిరాకరణపై రేవంత్ అసంతృప్తి

- కేంద్రం కక్ష సాధింపు చర్యలేనని ఆరోపణ
- అమెరికా పర్యటనకు విదేశాంగ శాఖ అనుమతి నిరాకరణ

2






# ఆటో కార్మిక సంఘాల సమ్మె విరమణ !

- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చలు సఫలం
- డిమాండ్స్ పట్ల ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసిన మంత్రి!
- ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

2

# పద్మవ్యూహంలోకి మంత్రి కొండా సురేఖ ?

- వ్యాపారిపై దాడిచేసిన కేసులో మాజీ ఓఎస్డీ డ్రైవర్ అరెస్ట్!
- మంత్రికి వ్యతిరేకంగా సంతకాల సేకరణలో రేవంత్ వర్గం!
- కొండా మురళికి దొరకని బట్టి అపాయింట్మెంట్!
- బీజేపీ లోకి వెళ్తున్నారంటూ సొంత పార్టీ నేతల ప్రచారం!



**తెలంగాణ బ్యూరో సిరి న్యూస్ :**

తెలంగాణ కాంగ్రెస్ లో మంత్రి కొండా సురేఖ కూతురు ముఖ్యమంత్రి పై చేసిన వ్యాఖ్యలు రేపిన దుమారం రేవుతున్నాయి .దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు ఆమె కూతురు చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలంటూ

మిగతా 3వ పేజీలో..



# కొండా సురేఖతో ఖర్గే భేటీ

- కుమార్తె వ్యాఖ్యలపై ఆరా.. రాజకీయ పరిణామాలపై చర్చ
- బెంగళూరులో 15 నిమిషాల పాటు సమావేశం
- సుస్మిత వ్యాఖ్యలపై ఖర్గే ప్రశ్నలు
- పార్టీకి నష్టం కలిగించే వ్యాఖ్యలు వద్దని సూచన
- ఘటనపై ఖర్గేకు సురేఖ వివరణ
- రాష్ట్ర నేతల అపాయింట్‌మెంట్ దక్కకపోవడంతో భేటీ

**బెంగళూరు, ఆగస్టు 23, సిరి న్యూస్:**

తెలంగాణ మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో బెంగళూరులో హఠాత్తుగా సమావేశమయ్యారు. సుమారు 15 నిమిషాల

మిగతా 2వ పేజీలో..

# గచ్చిబౌలిలో సాజిద్ అక్రమ నిర్మాణాల బాగోతం

- నిబంధనలకు విరుద్ధంగా భవనాల నిర్మాణం
- పీజీ హాస్టళ్లుగా మార్చి భారీగా అద్దెల వసూళ్లు
- సాజిద్‌పై గతంలోనే ఫిర్యాదులు ఉన్నట్లు వెల్లడి
- అక్రమ నిర్మాణాలపై హైడ్రా ప్రత్యేక దృష్టి

3

# గచ్చిబౌలిలో మరో భవనం కూల్చివేత

- ఏడంతస్తుల భవనానికి ప్రమాదం తప్పించే చర్యలు
- శిథిలాలతో దెబ్బతిన్న భవనంపై చర్యలు
- సీఎంసీ, హైడ్రా బృందాల సంయుక్త ఆపరేషన్
- భారీ యంత్రాలతో కూల్చివేత
- అపార్ట్‌మెంట్ వాసులను ఖాళీ చేయించిన అధికారులు
- అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

3





# జిల్లా స్థాయిలో 90 శాతం వైద్య సేవలు

- ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నాం: దామోదర్ రాజనర్సింహ
- నారాయణఖేడ్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం
- ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి
- జిల్లా స్థాయిలోనే ప్రత్యేక చికిత్సలు
- ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం

2

# చైనాకు అజిత్ దోవల్..

- వాంగ్ యీతో 25వ విడత ప్రత్యేక ప్రతినిధుల భేటీ
- భారత్–చైనా సరిహద్దు వివాదమే ప్రధాన అజెండా
- ద్వైపాక్షిక సంబంధాలపైనా చర్చించే అవకాశం
- బ్రిక్స్ సదస్సుకు ముందు కీలక సమావేశం



4

# పార్లమెంట్ ప్రొరోగేషన్‌పై ఉత్కంఠ

- పది రోజులు దాటినా జారీ కానీ ఉత్తర్వులు
- మహిళా రిజర్వేషన్ సవరణపై మళ్లీ ఊహాగానాలు
- డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల ఆందోళన
- ప్రత్యేక సమావేశం ఉంటుందా?
- కేంద్రం వ్యూహంపై కాంగ్రెస్ ప్రశ్నలు

4



# మళ్లీ సిద్ధమైన జైషే ఉగ్ర స్థావరం!

- ఆపరేషన్ సిందూర్‌లో దెబ్బ..
- 15 నెలల తర్వాత పునర్నిర్మాణం
- పాక్ ప్రభుత్వమే నిధులిచ్చినట్లు సమాచారం
- బహవల్పూర్‌లోని మార్కజ్ సుభాన్ అల్లా

4





# అనుమతి నిరాకరణపై రేవంత్ అసంతృప్తి

- కేంద్రం కక్ష సాధింపు చర్యలేనని ఆరోపణ
- అమెరికా పర్యటనకు విదేశాంగ శాఖ అనుమతి నిరాకరణ
- లండన్ నుంచే హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం
- ఖర్గేకు సీఎం రేవంత్ ప్రత్యేక ధన్యవాదాలు
- లండన్‌లో ముగిసిన అధికారిక కార్యక్రమాలు
- హైదరాబాద్‌కు వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తానని ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 24, సిరి న్యూస్:

అమెరికా పర్యటనకు విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించడంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. అనుమతి లభించకపోవడంతో లండన్ నుంచే నేరుగా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ వ్యవహారంపై సామాజిక మాధ్యమం ద్వారా స్పందించిన సీఎం కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించారు.

**ఖర్గేకు కృతజ్ఞతలు**

తన విదేశీ పర్యటనకు అనుమతి నిరాకరణపై స్పందించి తనకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. దేశవ్యాప్తంగా తనకు మద్దతుగా స్పందించిన పార్టీ నాయకులు, ప్రజలకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

**లండన్ పర్యటన విజయవంతం**

లండన్‌లో గత మూడు రోజులుగా నిర్వహించిన అన్ని అధికారిక కార్యక్రమాలు, సమావేశాలు విజయవంతంగా ముగిశాయని సీఎం పేర్కొన్నారు. లండన్ పర్యటనలో నిర్ణయించిన కార్యక్రమాలను పూర్తి చేసినట్లు తెలిపారు.

**బోస్టన్ పర్యటన రద్దు**

విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించడంతో బోస్టన్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమాలు రద్దయ్యాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. దీంతో షెడ్యూల్‌లో మార్పు చేసుకుని లండన్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరినట్లు వెల్లడించారు.

**హైదరాబాద్‌కు వచ్చాక వివరణ**

విదేశీ పర్యటనలకు అనుమతి నిరాకరించడం, అందుకు దారితీసిన కారణాలపై హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత మీడియా ముందుకు వచ్చి పూర్తి వివరాలు వెల్లడిస్తానని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర నిర్ణయం వెనుక ఉన్న అంశాలను ప్రజలకు వివరిస్తానని తెలిపారు.

# కొండా సురేఖతో ఖర్గే భేటీ

మొదటిపేజీ తరువాయి

పాటు జరిగిన ఈ భేటీలో ఇటీవల సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు, అనంతరం చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలపై చర్చ జరిగినట్లు సమాచారం.

**సుస్మిత వ్యాఖ్యలపై ఆరా**

కుమార్తె చేసిన వ్యాఖ్యలపై ఖర్గే నేరుగా సురేఖను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగించేలా బహిరంగ వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు పార్టీ క్రమశిక్షణను పాటిస్తూ మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించినట్లు తెలిసింది.

**ఘటనపై సురేఖ వివరణ**

ఖర్గే అడిగిన ప్రశ్నలకు మంత్రి సురేఖ వివరణ ఇచ్చారు. సుస్మిత చేసిన వ్యాఖ్యల వెనుక ఉన్న పరిస్థితులు, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలను వివరించినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో తన ప్రమేయం లేదని, కుమార్తె చేసిన వ్యాఖ్యలను తనకు ఆపాదించడం సరికాదని ఆమె ఇప్పటికే పార్టీ క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే.

**అపాయింట్‌మెంట్ దక్కకపోవడంతో**

రాష్ట్రానికి చెందిన కొందరు ముఖ్య నేతలను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరినా సమయం లభించకపోవడంతోనే నేరుగా ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసినట్లు సురేఖ వివరించినట్లు సమాచారం. తాజా పరిణామాల నేపథ్యంలో ఖర్గేతో ఆమె భేటీ కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



# జిల్లా స్థాయిలో 90 శాతం వైద్య సేవలు

నారాయణఖేడ్, సిరి న్యూస్:




తెలంగాణలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన బాలాజీ అనురాధ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి అందుబాటులో ఉన్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు.

**జిల్లా స్థాయిలోనే ప్రత్యేక వైద్యం**

రాష్ట్రంలో ప్రస్తుతం 90 శాతం వైద్య చికిత్సలు జిల్లా స్థాయిలోనే అందేలా ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. చిన్నచిన్న వైద్య అవసరాల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా అన్ని రకాల ప్రత్యేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు.

**ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం**

విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక పరికరాలు, నాణ్యమైన వైద్య సేవలు, నిపుణులైన వైద్యులను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. దీంతో ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని అన్నారు.

**గ్రామీణ ప్రాంతాలకు ప్రయోజనం**

నారాయణఖేడ్ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసిన నిర్వాహకులను మంత్రి అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం వల్ల స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. ఆరోగ్య రంగంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు.

**నాణ్యమైన వైద్యమే లక్ష్యం**

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, సబ్ కలెక్టర్ హరిణి, ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి, డాక్టర్ కే. శ్రీధర్, ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.






# తెలంగాణ అభివృద్ధికి ప్రవాసుల సహకారం

లండన్, ఆగస్టు 24, సిరి న్యూస్:

తెలంగాణ అభివృద్ధి లక్ష్యాలను ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలుగు ప్రవాసులకు పిలుపునిచ్చారు. లండన్‌లో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ప్రవాసులతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి పెట్టుబడుల కేంద్రంగా, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.

**అభివృద్ధి ప్రణాళికలపై చర్చ**

రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల విస్తరణపై సీఎం ప్రవాసులకు వివరించారు. విద్య, సాంకేతిక రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను కూడా వివరించారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధిలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సమాజం భాగస్వామ్యం కావాలని కోరారు.

**ప్రవాసులు రాయబారులుగా నిలవాలి**

ప్రపంచవ్యాప్తంగా ప్రవాసులకు ఉన్న పరిచయాలు, అనుభవాలు, నైపుణ్యాలను తెలంగాణ పురోగతికి వినియోగించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. 'తెలంగాణ రైజింగ్' లక్ష్యాలను ఆయా దేశాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ రాష్ట్రానికి మంచి రాయబారులుగా నిలవాలని కోరారు. రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై మరింత బలంగా నిలబెట్టేందుకు ప్రభుత్వం, ప్రవాస తెలుగు సమాజం కలిసి పనిచేయాలని అన్నారు.

**పెట్టుబడులకు అనుకూల వాతావరణం**

తెలంగాణలో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణలు, పరిశ్రమల విస్తరణకు తీసుకుంటున్న చర్యలను ప్రవాసులకు వివరించారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న కొత్త అవకాశాలను గుర్తించి పెట్టుబడులు పెట్టాలని కోరారు.

**అభివృద్ధిలో భాగస్వామ్యం**

సమావేశంలో పాల్గొన్న తెలుగు ప్రవాసులు తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాలపై ఆసక్తి వ్యక్తం చేశారు. విద్య, ఆరోగ్యం, సాంకేతికత, పరిశ్రమల రంగాల్లో తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. రాష్ట్ర పురోగతికి అవసరమైన సూచనలు, సలహాలను ప్రభుత్వ ప్రతినిధులతో పంచుకున్నారు. 'తెలంగాణ రైజింగ్' లక్ష్యాల సాధనలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి తెలుగు వ్యక్తి భాగస్వామి కావాలని సీఎం ఆకాంక్షించారు.

# భారత్ అంతరిక్ష విజయాలు యువతకు స్ఫూర్తి: రేవంత్‌రెడ్డి

- శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు సీఎం అభినందనలు
- చంద్రయాన్-3 విజయం చారిత్రక ఘట్టమని వ్యాఖ్య
- తెలంగాణను స్పేస్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం
- పరిశోధనలు, ఆవిష్కరణలకు ప్రోత్సాహం
- యువత పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగాలి

హైదరాబాద్, ఆగస్టు 23, సిరి న్యూస్:

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి దేశ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, అంతరిక్ష రంగంలో పనిచేస్తున్న సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అంతరిక్ష పరిశోధనల్లో భారత్‌కు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన వారి కృషిని ప్రశంసించారు. చంద్రయాన్3 విజయంతో చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతంలో అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు.

**చంద్రయాన్-3 చారిత్రక విజయం**

చంద్రయాన్3 విజయంతో ప్రపంచానికి భారత శాస్త్ర, సాంకేతిక సామర్థ్యం మరోసారి నిరూపితమైందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ఘనత దేశ ప్రతిష్ఠను మరింత పెంచిందని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులందరినీ అభినందించారు.

**శాస్త్రవేత్తల కృషి ప్రశంసనీయం**

చంద్రయాన్3 వంటి విజయాల వెనుక శాస్త్రవేత్తల అంకితభావం, ఏళ్ల తరబడి సాగిన పరిశోధనలు, నిరంతర కృషి ఉన్నాయని సీఎం తెలిపారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సాధిస్తున్న విజయాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

**తెలంగాణ స్పేస్‌టెక్ హబ్‌గా**

అంతరిక్ష, సాంకేతిక రంగాల్లో తెలంగాణ కూడా ముందంజలో ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. స్టార్టప్‌లకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో రాష్ట్రం స్పేస్‌టెక్ హబ్‌గా రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధికి తెలంగాణను కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

**యువత ఆవిష్కరణల వైపు**

యువత కొత్త ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని సీఎం సూచించారు. పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. విజ్ఞానం, పరిశోధనలు, సాంకేతిక నైపుణ్యాలే భవిష్యత్ అభివృద్ధికి కీలకమని అన్నారు. భారత యువత ప్రపంచ స్థాయి విజయాలను సాధించే సామర్థ్యం కలిగి ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో భారత్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఆటో కార్మిక సంఘాల సమ్మె విరమణ !

తెలంగాణ బ్యూరో ఆగష్టు23, సిరి న్యూస్:

తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి నుండి చేయాలనుకున్న ఆటోల సమ్మెను విరమించుకున్నట్టు రాష్ట్ర ఆటో మరియు యాప్ ఆధారిత సంఘాల జేఏసీ ప్రకటించింది. దాదాపు 6 లక్షల మంది ఆటో కార్మికుల తమ సమస్యలను పరిష్కరించాలంటూ 14 సమస్యలతో కూడిన డిమాండ్లతో ఇటీవల తెలంగాణ రవాణా శాఖకు సమ్మె చేస్తున్నట్టు నివేదించారు. ఐతే ఆదివారం రవాణా శాఖ మంత్రితో జరిగిన చర్చలు సఫలం కావడంతో రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ నేతలు సమ్మె విరమిస్తున్నట్టు ప్రకటించారు. తాము చేసిన 14 డిమాండ్లకు రవాణా శాఖ సానుకూలంగా స్పందించిందని తమ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిందని వారు పేర్కొన్నారు.

**ఆటో కార్మిక సంఘాల కు ప్రభుత్వం నుండి సానుకూల అంశాలు***

ఆర్టీసీ పక్షాన ఈవి ఆటో లు కొనే ప్రసక్తే లేదు అది దుష్ప్రచారం మాత్రమే ఆర్టీసీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించింది.విధివిధానాలకు సెప్టెంబర్ 1 వ తేదీ కార్మిక శాఖ & రవాణా శాఖ & ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో సంయుక్త సమావేశం.. 2012 తర్వాత ఆటో చార్జీలు పెంచలేదు కాబట్టి ఆటో చార్జీలు పెంచడానికి అంగీకరిస్తూ ఎంత పెంచాలి అనే దానిపై తగిన నివేదిక తీసుకొని సంబంధిత జీవో విడుదల చేయడానికి అంగీకారం.. ఓలా, ఉబెర్ లా మాదిరి ప్రభుత్వం తరుపున యాప్ చేయాలని నిర్ణయం ప్రభుత్వం ఐటీ శాఖ నుండి యాప్ ప్రారంభించేందుకు తగిన ప్రక్రియ ప్రారంభిస్తాం.. ద్విచక్ర వాహనాల్లో రాపిడో,ఓలా ఉబెర్ నడిపే వాటికి ఎల్లో ప్లేట్ ఉన్న వాటికి మాత్రమే ప్రయాణికుల ను తరలింపు పై నిర్ణయం తీసుకుంటాం.. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు 12 వేల రూపాయల అంశంపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తగిన అంశాలు పరిగణన లోకి తీసుకొని ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి,సహచ మంత్రులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటాం..హైదరాబాద్ క్యూర్ ఏరియా పరిధిలో పాత డీజిల్ , పెట్రోల్ ఆటో లకు రెట్రోఫిట్మెంట్ ద్వారా ఎలక్ట్రిక్ ఆటో లుగా మార్చడానికి 1.50 లక్షలు ప్రభుత్వం సహాయం అందిస్తుంది. కొత్త ఆటో లు కొనుగోలు చేయడానికి సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. హైదరాబాద్ లో కాలుష్యాన్ని తగ్గించడానికి పర్యావరణాన్ని కాపాడడానికి నగరంలో ఈవి ఆటో లుగా మార్చడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఆటో కార్మికుల సోదరులు వారి డిమాండ్స్ పట్ల ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉంది.ఆటో కార్మిక సంఘాలతో చర్చలు జరిపిన రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి , అడిషనల్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్ , జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్ ,శివ లింగయ్య , వెంకట రమణ ఈ సమావేశం లో వివిధ ఆటో , క్యాబ్, వ్యాన్ యూనియన్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




# తెలంగాణ బీజేపీలో 'మిషన్ 2029' మంటలు

మొదటిపేజీ తరువాయి

బీజేపీలో చేరిన ఆమె పార్టీ విస్తరణకు పనిచేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి విజయం సాధించారు. కేంద్ర మంత్రివర్గంలోనూ అవకాశం వస్తుందని భావించినప్పటికీ అది జరగలేదు. తాజాగా వ్యూహాత్మక బృందంలోనూ ఆమెకు ప్రాధాన్యం లేకపోవడం అధిష్ఠానం వ్యూహంపై చర్చకు దారితీసింది.

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో పోటీ**

రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకున్న బీజేపీ.. అధికారంలోకి రావడమే తమ లక్ష్యమని చెబుతోంది. అయితే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ప్రధాన పోటీ కనిపిస్తోందన్న విశ్లేషణలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో ప్రజల్లోకి వెళ్తుండగా, బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలను తీవ్రతరం చేస్తోంది. ఈ రెండు పార్టీల మధ్య పోటీలో బీజేపీ తన బలాన్ని ఓటు బ్యాంకుగా మలుచుకోవాల్సిన సవాలును ఎదుర్కొంటోంది.

**అంతర్గత విభేదాలే పెద్ద సవాలు**

తెలంగాణ బీజేపీలో నాయకుల మధ్య సమన్వయ లోపం పార్టీకి ప్రధాన సమస్యగా మారిందన్న చర్చ కొనసాగుతోంది. రాష్ట్ర స్థాయి నేతలు ఒకే వ్యూహంతో ముందుకు సాగకపోవడం, అంతర్గత విభేదాలు పార్టీ విస్తరణకు అడ్డంకిగా మారుతున్నాయన్న అభిప్రాయాలు ఉన్నాయి. తెలంగాణ నేతల మధ్య సమన్వయం పెంచుకోవాల్సిన అవసరంపై ప్రధాని నరేంద్ర మోదీ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు గతంలో వార్తలు వెలువడ్డాయి.

**ఒంటరి పోరుపై ఆసక్తి**

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నరపరాజు రామచందర్‌రావు ఇటీవల చేసిన వ్యాఖ్యలు కూడా చర్చకు దారితీశాయి. రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు లేకుండా బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అయితే గ్రామస్థాయిలో పార్టీ నిర్మాణం ఇంకా బలోపేతం కావాల్సి ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం ఎంతవరకు ఫలిస్తుందనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

**వ్యూహం మార్చాల్సిందే**

మిషన్ 2029 లక్ష్యాన్ని చేరుకోవాలంటే తెలంగాణ బీజేపీ ముందుగా అంతర్గత విభేదాలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాన్ని విస్తృతం చేయడంతో పాటు బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా తమను తాము ప్రజల ముందు నిలబెట్టుకోవాల్సి ఉంటుంది. క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను బలోపేతం చేసి, నేతల మధ్య సమన్వయం పెంచుకుంటేనే రాబోయే ఎన్నికల్లో అధికార లక్ష్యం దిశగా బీజేపీ ముందుకు సాగగలదనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# గచ్చిబౌలిలో మరో భవనం కూల్చివేత

**గచ్చిబౌలి, ఆగస్టు 23, సిరి న్యూస్:**

రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోని ఆంజనేయనగర్‌లో శనివారం ఏడంతస్తుల భవనం కూలిన ఘటన నేపథ్యంలో పక్కనే ప్రమాదకరంగా మారిన మరో ఏడంతస్తుల భవనాన్ని అధికారులు ఆదివారం కూల్చివేశారు. సీఎంసీ, హైడ్రా బృందాలు సంయుక్తంగా చేపట్టిన ఈ చర్యతో చుట్టుపక్కల ప్రజలకు పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించారు.

**శిథిలాలతో దెబ్బతిన్న భవనం**

సాజిద్‌కు చెందిన భవనం శనివారం కూలిపోవడంతో దాని శిథిలాలు పక్కనే ఉన్న మరో ఏడంతస్తుల భవనంపై పడ్డాయి. దీంతో ఆ నిర్మాణం తీవ్రంగా దెబ్బతిని ఏ క్షణంలోనైనా కూలిపోయే ప్రమాదకర పరిస్థితికి చేరింది. భవనం చుట్టుపక్కల ప్రజలకు, ఇతర నిర్మాణాలకు ముప్పు ఉందని సీఎంసీ అధికారులు నిర్ధారించారు.

**భారీ యంత్రాలతో కూల్చివేత**

సీఎంసీ అధికారుల అభ్యర్థన మేరకు హైడ్రా బృందాలు రంగంలోకి దిగి కూల్చివేత చేపట్టాయి. రెండు భవనాలు అత్యంత సమీపంలో, మధ్యలో ఖాళీ స్థలం లేకుండా నిర్మించడంతో కూల్చివేత క్లిష్టంగా మారింది. 'బాహుబలి' జేసీబీ వంటి భారీ యంత్రాలతో చుట్టుపక్కల నిర్మాణాలకు నష్టం కలగకుండా జాగ్రత్తగా పనులు చేపట్టారు.

**అపార్ట్‌మెంట్ వాసుల తరలింపు**

కూల్చివేత సందర్భంగా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా సమీపంలోని స్టెర్లింగ్ వైట్‌ఫీల్డ్ అపార్ట్‌మెంట్ నివాసితులను ఇళ్ల నుంచి ఖాళీ చేయించారు. ప్రమాదకర ప్రాంతంలోకి ఎవరూ వెళ్లకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కూల్చివేత పూర్తయ్యే వరకు పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

**50 గజాల్లో ఏడంతస్తులు**

ఆంజనేయనగర్‌లో అనుమతులు లేకుండానే కేవలం 50 గజాల స్థలంలో ఏడంతస్తుల భవనాలు నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ఇలాంటి నిర్మాణాలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఘటన నేపథ్యంలో అక్రమ నిర్మాణాలపై మరింత కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.







# పవర్ ఎగ్జిబిషన్‌కు భారీ స్పందన

- విద్యుత్ సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన
- రెండో రోజు సందర్శకులతో కళకళలాడిన ప్రదర్శన
- విద్యుత్ పంపిణీ వ్యవస్థపై విద్యార్థుల ఆసక్తి
- స్మార్ట్ మీటర్లు, డిజిటల్ సేవలపై అవగాహన
- విద్యుత్ భద్రతపై ప్రత్యక్ష ప్రదర్శనలు
- యువతలో సాంకేతిక ఆసక్తి పెంపే లక్ష్యం

**హైదరాబాద్, ఆగస్టు 24, సిరి న్యూస్:**

హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవర్ ఎగ్జిబిషన్-2026 రెండో రోజు సందర్శకులతో సందడిగా మారింది. పాఠశాల విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రదర్శనను సందర్శించి విద్యుత్ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికత, పంపిణీ వ్యవస్థ, భద్రతా ప్రమాణాలు, సంస్కరణలపై అవగాహన పొందారు.

**సాంకేతికతపై ఆసక్తి**

విద్యార్థులు వివిధ స్టాళ్లను సందర్శిస్తూ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుంచి వినియోగదారుల ఇళ్లకు సరఫరా అయ్యే విధానాన్ని అధికారులు, ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లు, స్మార్ట్ మీటర్లు, విద్యుత్ భద్రతా పరికరాలు, డిజిటల్ పర్యవేక్షణ వ్యవస్థలు, పునరుత్పాదక ఇంధన వనరులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

**ఆధునిక సేవలపై అవగాహన**

విద్యుత్ రంగంలో వినియోగిస్తున్న ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ ఆధారిత సేవలు, కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరును అధికారులు వివరించారు. విద్యుత్ అంతరాయాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, వినియోగదారులకు అందిస్తున్న ఆన్‌లైన్ సేవలపై కూడా సందర్శకులకు అవగాహన కల్పించారు.




**భద్రతపై ప్రత్యక్ష ప్రదర్శనలు**

విద్యుత్ భద్రతకు సంబంధించిన స్టాళ్లలో ప్రమాదాల నివారణ, సురక్షిత వినియోగ పద్ధతులు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులతో పాటు సాధారణ సందర్శకులు కూడా వీటిని ఆసక్తిగా తిలకించారు.

**అభివృద్ధిని ప్రజలకు చేరువగా**

మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన ద్వారా తెలంగాణ విద్యుత్ రంగంలో జరుగుతున్న అభివృద్ధి, సాంకేతిక పురోగతి, వినియోగదారుల సేవల మెరుగుదలపై ప్రజలకు ప్రత్యక్ష అవగాహన కల్పించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. విద్యుత్ సంస్థల ఆధునికీకరణ, హరిత ఇంధన ప్రాజెక్టులు, డిజిటల్ సేవలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపొందిస్తున్న ప్రణాళికలను ప్రజలకు పరిచయం చేస్తున్నామని పేర్కొన్నారు. రెండో రోజే భారీగా సందర్శకులు తరలిరావడంతో చివరి రోజు మరింత రద్దీ ఉండే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

# ప్రాంక్ మెసేజ్‌తో బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

- కిడ్నాప్ అంటూ ప్రియురాలికి యువకుడి మెసేజ్
- 112కు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి పోలీసులు
- కేపీహెచ్‌బీ ఫ్లాట్‌లో రూ.30 లక్షల నగదు స్వాధీనం
- మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు పోలీసుల ఆధీనంలోకి

**హైదరాబాద్, ఆగస్టు 23, సిరి న్యూస్:**

ఒక యువకుడు సరదాగా చేసిన ప్రాంక్ మెసేజ్ హైదరాబాద్‌లో సాగుతున్న భారీ క్రికెట్ బెట్టింగ్ వ్యవహారాన్ని పోలీసుల ముందు పెట్టింది. తనను కొందరు కిడ్నాప్ చేశారంటూ ప్రియురాలికి పంపిన సందేశంతో ఆమె అత్యవసర నంబర్ 112కు సమాచారం ఇవ్వడంతో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ) పోలీసులు రంగంలోకి దిగారు. యువకుడు నివసిస్తున్న ఫ్లాట్‌లో సోదాలు చేయగా రూ.30 లక్షల నగదు, బెట్టింగ్‌కు ఉపయోగిస్తున్న మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు బయటపడటంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

**కిడ్నాప్ అంటూ ప్రాంక్**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సుమంత్, మనోజ్, గౌతమ్ ముగ్గురు యువకులు కేపీహెచ్‌బీ పరిధిలోని ఓ ఫ్లాట్‌లో ఉంటున్నారు. వారిలో ఒకరు సరదాగా తనను కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేశారంటూ ప్రియురాలికి సందేశం పంపాడు. అది నిజమేనని భావించిన యువతి ఆందోళనకు గురై వెంటనే 112కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించింది.

**ఫ్లాట్‌లో సోదాలతో అసలు విషయం**

యువతి సమాచారంతో పోలీసులు వెంటనే సంబంధిత ఫ్లాట్‌కు చేరుకున్నారు. అక్కడ కిడ్నాప్‌కు సంబంధించిన ఎలాంటి ఆధారాలు కనిపించకపోగా, అనుమానాస్పదంగా ఉన్న నగదు, ఎలక్ట్రానిక్ పరికరాలను గుర్తించారు. సోదాల్లో రూ.30 లక్షల లెక్కల్లో లేని నగదుతో పాటు బెట్టింగ్‌కు వినియోగిస్తున్న పలు మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లను స్వాధీనం చేసుకున్నారు.

**ముగ్గురి అరెస్ట్**

ప్రాంక్ మెసేజ్ పంపిన యువకుడితో పాటు ఫ్లాట్‌లో ఉన్న సుమంత్, మనోజ్, గౌతమ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న నగదు ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ద్వారా సమకూరినదిగా పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం.

**నెట్‌వర్క్‌పై దర్యాప్తు**

ఫ్లాట్ కేంద్రంగా ఎంతకాలంగా బెట్టింగ్ నిర్వహిస్తున్నారు? ఈ వ్యవహారంలో మరెవరెవరి ప్రమేయం ఉంది? నగదు లావాదేవీలు ఎలా జరిగాయి? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సరదాగా పంపిన ఓ కిడ్నాప్ మెసేజ్ చివరకు భారీ బెట్టింగ్ ముఠా గుట్టును రట్టు చేయడం ఆసక్తికరంగా మారింది.

# పద్మవ్యూహంలోకి మంత్రి కొండా సురేఖ ?

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ జారీచేసిన షోకాజ్ నోటీసుతో మొదలైన సమస్య రోజు రోజుకు మంత్రిని చుట్టుముడుతోంది. షోకాజ్ కు వివరణ ఇచ్చిన మంత్రి తనకు ఆ వ్యాఖ్యలతో సంబంధమేంటని ,తన కూతురు చేసిన వ్యాఖ్యలకు తనకు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలంటూ క్రమశిక్షణ కమిటీకి లేఖ రాసారు. ఆ లేఖ పై స్వంత ఆపార్టీ నేతలు తీవ్రంగా స్పందించారు. కూతురు వ్యాఖ్యలకు సంబంధంలేదంటూ చెప్పడం బాధ్యతారాహిత్యమేనని ఆమెపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.

**రెండవ లేఖ రాసిన మంత్రి కొండా సురేఖ**

**జవాబిచ్చిన మంత్రి లక్ష్మణ్!**

జరుగుతున్న పరిమాణాలు చూస్తుంటే కేవలం బీసీ మంత్రి ఐనందువల్లే తనపై కుట్ర జరుగుతోందని ఆ కుట్ర వెనకాల ఓ అదృశ్య శక్తి ఉందంటూ ఆమె రెండవ లేక రాసారు.

ఇందుకు స్పందించిన మరో మంత్రి లక్ష్మణ్ మంత్రి కొండా సురేఖ విషయంలో కుట్రలు కుతంత్రాలు అంటూ ఏమి లేవని పేర్కొన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రిపై కూతురు వ్యాఖ్యలు చేసినపుడు మంత్రి స్పందిచకపోగా తనకు షోకాజ్ ఎలా ఇస్తారనడం తగదన్నారు.పార్టీ కి నష్టం కలుగుతున్నపుడు ఎంతటివారినైనా పార్టీ ఉపేక్షించదని అయన పేర్కొన్నారు.మంత్రి ఆవేదన పూరిత లేఖకు మరో మంత్రి ఘాటుగా బధులివ్వడంపై కొండా వర్గంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది.

**కొండా సురేఖ మాజీ ఓఎస్డి డ్రైవర్ అరెస్ట్**

ఒకవైపు కొండా సుస్మిత ఉదంతంతో చిక్కుల్లో పడ్డ మంత్రి కొండా సురేఖకు తన మాజీ ఓఎస్డి డ్రైవర్ అరెస్ట్ మూలంగా ఆమెకు ప్రభుత్వం వైపునుండి మరో షాక్ ఇచ్చినట్టు అర్థమవుతోంది.గతంలో మేడిపల్లి పోలీస్స్టేషన్ పరిధిలో ఓ వ్యాపారిపై దాడి చేసిన కేసులో మంత్రి మాజీ ఓఎస్డి సుమంత్ తో పాటు ఐదుగురిపై అప్పట్లో కేసు నమోదు అయ్యింది.ఓ వ్యాపారిని మాట్లాడుదామని తీసుకెళ్లి 10 కోట్లు ఇవ్వలసిందిగా డిమాండ్ చేసారని,ఇవ్వనందుకు విచక్షణారహితంగా దాడిచేశారంటూ అప్పట్లో మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో జీరో ఎఫ్ఐఅర్ నమోదు కాగా ఆదివారం సుమంత్ డ్రైవర్ ను తెల్లాపూర్ లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ప్రస్తుత పరిణామాల్లో ఈ సంఘటన కూడా మంత్రిని టార్గెట్ చేస్తూ చేసిందేనని ఆమె వర్గీయులు వాపోతున్నారు.

**కొండా సురేఖను కావాలనే**

**ఇబ్బందిపెడుతున్నారు.**

మంత్రి కొండా సురేఖ బీసీ మంత్రి అయినందువల్ల ఆమెను కావాలనే ఇబ్బంది పెడుతున్నారని అఖిల భారత ఓబీసీ సంఘము నేతలు వ్యాఖ్యానించారు.మంత్రి కొండా విషయంలో ఆమెకు ఇబ్బంది కలిగించే విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఢిల్లీలోని రాహుల్ గాంధీ నివాసాన్ని ముట్టడిస్తామని ఏ సంఘము నేతలు హెచ్చరించారు.

ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ నేతలకు మరింత ఇబ్బందికి గురిచేస్తున్నాయి.

**మంత్రి బీజేపీలోకి వెళ్తున్నారంటూ ప్రచారం!**

తెలంగాణ కాంగ్రెస్ లో ఇప్పుడు మంత్రి కొండాకు మద్దతుగా కొందరు వ్యతిరేకంగా కొందరన్నట్టు ఎవరికీ వారే స్టేట్మెంట్లు ఇస్తున్నారు,ఈ పరిస్థితుల్లో మంత్రి కొండా సురేఖ బీజేపీ లోకి వెళ్తున్నారంటూ వరంగల్ జిల్లా నేతలు మాట్లాడటం పరోక్షంగా మంత్రిని బదనాం చేయడానికి రేవంత్ వర్గం కాంగ్రెస్ నేతలు చేస్తున్న కుట్రగా మంత్రి కొండా వర్గీయులు వాపోతున్నారు,ఎలాగైనా కొండా సురేఖను పార్టీ నుండి పంపాలని కొందరు నేతలు చూస్తున్నారంటూ వారు వాపోతున్నారు.

**కొండా మురళికి అపాయింట్మెంట్ ఇవ్వని**

**మంత్రి బట్టి విక్రమార్క!**

కొండా సుస్మిత వ్యాఖ్యల అనంతరం వేగంగా మంత్రి కొండా సురేఖ చుట్టూ ముదురుతున్న వివాదాలకు పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకుడు కొండా మురళి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఈ విషయంలో ఉపముఖ్యమంత్రి వద్ద సమస్య పరిష్కారానికి అపాయింట్మెంట్ కోసం ప్రయత్నించగా ఇందుకు బట్టి నిరాకరించినట్టు తెలిసింది.ఈ విషయంలో ఒక వైపు క్రమశిక్షణ కమిటి మరో వైపు ఏఐసీసీ పెద్దల జోక్యం ఉన్నందున వారే త్వరలో ఈ సమస్యకు ఓ పరిష్కారం చూపుతారని మంత్రి వ్యాఖ్యానించినట్టు తెలిసింది.ఇలా ఒకవైపు మంత్రి కొండా లేఖ రాయగానే మరో మంత్రి ఘాటుగా బదులివ్వం,మాజీ ఓఎస్డి పై ఉన్న పాతకేసులో ఇప్పుడు డ్రైవర్ ను అరెస్ట్ చేయడం,పార్టీ మారుతుందంటూ కొండపై ప్రచారం చేయడం,కొండా మురళి కి ఉప ముఖ్యమంత్రి బట్టి అపాంట్మెంట్ నిరాకరించడం లాంటి సంఘటనలు చూస్తుంటే మంత్రి కొండా సురేఖ ఇప్పుడు పద్మవ్యూహంలో బంది అయినట్టే అనిపిస్తోంది.ఈ వ్యూహంలో ఎలా బయటికి వస్తారన్నాదనికి కాలమే సమాధానము చెబుతుందేమో.



## గచ్చిబౌలిలో సాజిద్ అక్రమ నిర్మాణాల బాగోతం

**హైదరాబాద్, ఆగస్టు 24, సిరి న్యూస్:**

గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం కూలిన ఘటనతో బిల్డర్ సాజిద్ ఖాన్ అక్రమ నిర్మాణాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అతను నిర్మించిన పలు భవనాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. చిన్న స్థలాల్లో అనుమతులకు మించి అంతస్తులు నిర్మించి, వాటిని పీజీ హాస్టళ్లుగా మార్చి భారీగా అద్దెలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**చిన్న స్థలాల్లో భారీ నిర్మాణాలు**

గతంలో మెకానిక్‌గా పనిచేసిన సాజిద్ ఖాన్ అనంతరం నిర్మాణ రంగంలోకి వచ్చినట్లు సమాచారం. చిన్న స్థలాలను కొనుగోలు చేసి, నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. అనంతరం వాటిని పీజీ వసతి కేంద్రాలుగా మార్చి విద్యార్థులు, ఉద్యోగుల నుంచి అద్దెలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**హైడ్రా దృష్టి**

సాజిద్ అక్రమ నిర్మాణాలపై గతంలోనే పలు ఫిర్యాదులు అందినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. దీంతో సైబరాబాద్ పరిధిలో అతను నిర్మించిన భవనాలపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై చర్యలకు అధికారులు సిద్ధమవుతున్నారు.

**అధికారుల పాత్రపై ఆరా**

అక్రమ నిర్మాణాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన టౌన్ ప్లానింగ్ అధికారుల వివరాలను మున్సిపల్ అధికారులు సేకరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు సహకరించినట్లు తేలితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

**మరో భవనం కూల్చివేతకు సిద్ధం**

ప్రమాద స్థలంలో శిథిలాల తొలగింపు కొనసాగుతోంది. నేలమట్టమైన భవనం శిథిలాలను పూర్తిగా తొలగించిన తర్వాత వెనుక ఉన్న మరో అక్రమ జీ+6 భవనాన్ని కూల్చివేయనున్నారు. ముందుజాగ్రత్తగా జయదర్శిని అపార్ట్‌మెంట్ సీ బ్లాక్ వాసులు ఖాళీ చేసి వెళ్లిపోయారు.

**పరారీలో సాజిద్**

భవనం యజమాని సాజిద్ ఖాన్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. అతనిపై ఇప్పటికే కేసు నమోదు చేశారు. ఘటన నేపథ్యంలో సైబరాబాద్ పరిధిలో అతను నిర్మించిన ఇతర భవనాలపైనా అధికారులు దృష్టి సారించడంతో మరిన్ని అక్రమ నిర్మాణాల వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.



## గచ్చిబౌలి భవనం కూల్చివేతలో అధికారులపై వేటు

- బిల్డర్ అక్రమాలకు అండగా నిలిచిన అధికారులపై చర్యలు
- టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్‌కుమార్ సస్పెన్షన్
- మరికొందరు అధికారులపై చర్యలకు రంగం సిద్ధం

**హైదరాబాద్, ఆగస్టు 23, సిరి న్యూస్:**

గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం కూలిన ఘటనలో అధికారుల నిర్లక్ష్యం, బిల్డర్ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రమాదంలో ఇద్దరు కూలీలు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవడంలో విఫలమైన మాదాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి (ఏసీపీ) సంతోష్‌కుమార్‌ను కమిషనర్ సృజన సస్పెండ్ చేశారు. అక్రమ నిర్మాణాల విషయంలో ఆయన ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించినట్లు విచారణలో తేలిందని అధికారులు తెలిపారు.

**ఇద్దరు కూలీల మృతి**

శనివారం జరిగిన భవనం కూలిన ఘటనలో మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు టైల్స్ కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

**అధికారుల పాత్రపై దర్యాప్తు**

సాజిద్ అక్రమ నిర్మాణాలకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న టౌన్ ప్లానింగ్, మున్సిపల్ అధికారుల పాత్రపైనా ఉన్నతాధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదనే కోణంలో విచారణ సాగుతోంది. దర్యాప్తులో బాధ్యతారాహిత్యం నిర్ధారణ అయితే మరికొందరు అధికారులపైనా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## లిక్కర్ రవాణా కేసులో కారుమూరి అరెస్ట్

**హైదరాబాద్, ఆగస్టు 23, సిరి న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ రవాణా కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆదివారం అరెస్ట్ చేసింది. హైదరాబాద్ కొండాపూర్‌లోని ఆయన నివాసం నుంచి మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్న అధికారులు, తదుపరి విచారణ కోసం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి తరలించారు. మద్యం రవాణా టెండర్లలో అవకతవకలు, సబ్ కాంట్రాక్టుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని మళ్లించారన్న ఆరోపణలపై ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తోంది.

**రూ.15 కోట్ల లావాదేవీలపై ఆరా**


మద్యం రవాణా సిండికేట్‌తో సంబంధం ఉన్న వ్యక్తుల నుంచి కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు కారుమూరి సునీల్ కుమార్ నగదు, బ్యాంకు లావాదేవీల రూపంలో సుమారు రూ.15 కోట్లు అందుకున్నట్లు ఈడీ ఆరోపిస్తోంది. సబ్ కాంట్రాక్టులు ఇప్పించేందుకు నాగేశ్వరరావు తన పలుకుబడిని ఉపయోగించుకున్నట్లు దర్యాప్తు సంస్థ పేర్కొంది.

**టెండర్ నిబంధనల్లో అక్రమాల ఆరోపణలు**

ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఒక నిర్దిష్ట సిండికేట్‌కు ప్రయోజనం చేకూరేలా మద్యం రవాణా విధానంలో మార్పులు చేశారని ఈడీ ఆరోపించింది. సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్, ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్స్ వంటి సంస్థలకు అనుకూలంగా టెండర్ నిబంధనలు రూపొందించినట్లు దర్యాప్తులో గుర్తించినట్లు తెలిపింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రవాణా కాంట్రాక్టుల అవకతవకలపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఏపీ సీఐడీ నమోదు చేసిన కేసును ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద చేపట్టింది.

**ముందస్తు బెయిల్ పిటిషన్లు తిరస్కరణ**

అరెస్టు నుంచి రక్షణ కోరుతూ కారుమూరి నాగేశ్వరరావు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు జూలై 3న కొట్టివేసింది.

## నిజ్జర్ హత్యపై గోల్డీ బ్రార్
# సంచలన ఆడియో!

- **తామే హత్య చేశామని చెప్పినట్లు లీకైన టేప్**
- **పమ్మాతో సంభాషణలో కారణాలు వెల్లడించినట్లు సమాచారం**
- **డ్రగ్స్ కోసం యువకులను వినియోగించేవాడని ఆరోపణ**
- **బ్లాక్‌మెయిల్, ఇన్‌ఫార్మర్లుగా మార్చేవాడని వ్యాఖ్యలు**
- **అక్రమ ఆయుధాల వ్యాపారంపైనా ఆరోపణలు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 23, సిరి న్యూస్:**

ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. నిజ్జర్‌ను తామే హత్య చేశామని గ్యాంగ్‌స్టర్ గోల్డీ బ్రార్ చెప్పినట్లు వెల్లడించే ఆడియో టేప్ ఒకటి వెలుగులోకి వచ్చినట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. యూకేకు చెందిన ఖలిస్తానీ ఉగ్రవాది పరమ్‌జిత్ సింగ్ పమ్మాతో జరిగిన సంభాషణలో బ్రార్ ఈ హత్యకు సంబంధించిన కారణాలను వెల్లడించినట్లు సమాచారం.

**డ్రగ్స్ వ్యవహారంలో నిజ్జర్ పాత్ర?**

లీకైన ఆడియోలో బ్రార్ చేసినట్లు చెబుతున్న ఆరోపణలు సంచలనంగా మారాయి. డ్రగ్స్ విక్రయాలకు 16-17 ఏళ్ల యువకులను వినియోగించేందుకు నిజ్జర్ మద్దతు ఇచ్చేవాడని ఆయన ఆరోపించినట్లు తెలుస్తోంది. డ్రగ్స్ విక్రయించేలా యువకులను బ్లాక్‌మెయిల్ చేసేవాడని, కొందరిని ఇన్‌ఫార్మర్లుగా ఉపయోగించుకునేవాడని బ్రార్ పేర్కొన్నట్లు సమాచారం.

**అక్రమ ఆయుధాల వ్యాపారంపైనా ఆరోపణలు**

నిజ్జర్ అక్రమ ఆయుధాల వ్యాపారంలోనూ పాల్గొనేవాడని బ్రార్ ఆరోపించినట్లు తెలుస్తోంది. డ్రగ్స్, ఆయుధాల వ్యవహారాలతో పాటు యువకులను వినియోగించే తీరుపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని, ఈ కారణాలతోనే అతడిని హత్య చేసినట్లు బ్రార్ చెప్పినట్లు ఆడియోలో ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

**భారత్–కెనడా మధ్య దౌత్య వివాదం**

2023లో కెనడాలోని సర్రే ప్రాంతంలో గురుద్వారా సమీపంలో నిజ్జర్ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన భారత్-కెనడా దేశాల మధ్య తీవ్ర దౌత్య వివాదానికి దారితీసింది. నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్ల ప్రమేయం ఉందని అప్పటి కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించగా, భారత్ ఆ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది.

**సంబంధాలు క్రమంగా మెరుగుదల**

వివాదం నేపథ్యంలో ఇరు దేశాలు తమ దౌత్య సిబ్బందిని తగ్గించుకోవడంతో సంబంధాలు మరింత దిగజారాయి. అయితే కెనడా ప్రధానిగా మార్క్ కార్నీ బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్-కెనడా సంబంధాల్లో క్రమంగా సానుకూల మార్పులు కనిపించాయి. ఈ నేపథ్యంలో నిజ్జర్ హత్యపై గోల్డీ బ్రార్‌కు ఆపాదిస్తున్న తాజా ఆడియో టేప్ వెలుగులోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.



## పోలీసులపై కారం పొడి..
# కర్రలు, ఇటుకలతో దాడి

- **వాహన తనిఖీల సమయంలో ఘటన**
- **ముగ్గురు పోలీసులకు గాయాలు**
- **పోలీసుల కళ్లలో కారం పొడి చల్లిన గుంపు**
- **మైనర్ సహా నిందితుల కోసం గాలింపు**
- **ప్రధాన నిందితుడిపై ఇప్పటికే ఐదు కేసులు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 23, సిరి న్యూస్:**

దేశ రాజధాని ఢిల్లీలో విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ఓ గుంపు దాడికి పాల్పడింది. భల్స్వా డైరీ ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులపై కారం పొడి చల్లి, కర్రలు, ఇటుకలతో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ముగ్గురు పోలీసు సిబ్బంది గాయపడగా, ఘటనకు సంబంధించిన వీడియో వెలుగులోకి రావడంతో తీవ్ర చర్చకు దారితీసింది.

**వాహన తనిఖీల సమయంలో..**

శనివారం మధ్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో పోలీసులు భల్స్వా డైరీ ప్రాంతంలో సాధారణ గస్తీ నిర్వహిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా ఓ వాహనాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించగా, వాహన యజమానితో పాటు మరికొందరు వ్యక్తులు పోలీసులను అడ్డుకున్నట్లు అధికారులు తెలిపారు.

**కారం పొడి చల్లి దాడి**

పోలీసులను అడ్డుకున్న గుంపు ముందుగా వారి కళ్లలో కారం పొడి చల్లినట్లు సమాచారం. అనంతరం కర్రలు, ఇటుకలతో దాడికి దిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ముగ్గురు పోలీసు సిబ్బంది గాయపడ్డారు. దాడిలో సునీల్ అలియాస్ పంకజ్ ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అతడిపై గతంలోనే ఐదు కేసులు నమోదైనట్లు తెలిపారు.

**మైనర్ అదుపులోకి**

ఘటన అనంతరం పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. దాడిలో పాల్గొన్న ఓ మైనర్‌ను సంఘటనా స్థలంలోనే అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఘటనకు సంబంధించిన వీడియోలు, ఇతర ఆధారాలను పరిశీలిస్తూ నిందితులను గుర్తించే పనిలో ఉన్నారు.

**కారణాలపై ఆరా**

పోలీసులపై దాడికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు కొనసాగుతోంది. వాహనాన్ని ఎందుకు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారు? దాడిలో ఎంతమంది పాల్గొన్నారు? అనే అంశాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని అధికారులు తెలిపారు.

## చైనాకు అజిత్ దోవల్..
# సరిహద్దుపై కీలక చర్చలు

- **వాంగ్ యీతో 25వ విడత ప్రత్యేక ప్రతినిధుల భేటీ**
- **భారత్–చైనా సరిహద్దు వివాదమే ప్రధాన అజెండా**
- **ద్వైపాక్షిక సంబంధాలపైనా చర్చించే అవకాశం**
- **బ్రిక్స్ సదస్సుకు ముందు కీలక సమావేశం**
- **సరిహద్దులో శాంతి, స్థిరత్వం అవసరమన్న జైశంకర్**

**న్యూఢిల్లీ, ఆగస్టు 23, సిరి న్యూస్:**



భారత్-చైనా సరిహద్దు వివాదానికి పరిష్కారం కనుగొనే దిశగా మరో కీలక దౌత్య ప్రయత్నం ప్రారంభం కానుంది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సోమవారం చైనాలో పర్యటించి, ఆ దేశ విదేశాంగ మంత్రి వాంగ్ యీతో భేటీ కానున్నారు. మంగళవారం జరగనున్న ఈ సమావేశంలో ఇరు దేశాల ప్రత్యేక ప్రతినిధులు 25వ విడత చర్చల్లో పాల్గొంటారు. దాదాపు 2,488 కిలోమీటర్ల పొడవైన సరిహద్దుకు సంబంధించిన వివాదంతో పాటు ద్వైపాక్షిక సంబంధాలపై పలు అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.

**2003లో ప్రారంభమైన చర్చలు**

భారత్-చైనా సరిహద్దు సమస్యకు పరిష్కారం కనుగొనే లక్ష్యంతో ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చల ప్రక్రియ 2003లో ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇరు దేశాల ప్రతినిధులు పలు విడతల్లో చర్చలు జరుపుతున్నారు. తాజా సమావేశంలో సరిహద్దుల్లో పరిస్థితి, శాంతి, స్థిరత్వం, ఇరు దేశాల మధ్య సంబంధాల పురోగతిపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది.

**బ్రిక్స్ సదస్సుకు ముందు భేటీ**

సెప్టెంబర్‌లో న్యూఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనున్న నేపథ్యంలో దోవల్ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ సమావేశానికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. ఆయన భారత్‌కు వస్తే ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యే అవకాశముంది. ఇరు దేశాల సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై ఇరువురు నేతలు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**సరిహద్దులో శాంతి అవసరం**

దోవల్ పర్యటనకు ముందు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. చైనాతో సత్సంబంధాలు కొనసాగాలంటే సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, స్థిరత్వం తప్పనిసరిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల అరుణాచల్‌ప్రదేశ్‌లోని అప్పర్ సుబన్‌సిరి ప్రాంతంలోకి చైనా సైనికులు చొరబడ్డారనే నివేదికల నేపథ్యంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

**సంబంధాలపై కీలక దృష్టి**

సరిహద్దు వివాదంతో పాటు వాణిజ్యం, ద్వైపాక్షిక సంబంధాలు, పరస్పర సహకారం వంటి అంశాలు కూడా తాజా చర్చల్లో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. ఈ సమావేశం అనంతరం భారత్-చైనా సంబంధాలపై తదుపరి దిశ స్పష్టమయ్యే అవకాశముంది.

## బిట్స్ పిలానీ నుంచి రికార్డు స్థాయిలో పట్టాలు

- **15,153 మంది ఉద్యోగ నిపుణులకు డిగ్రీలు**
- **గతేడాదితో పోలిస్తే దాదాపు రెట్టింపు**
- **30 విభాగాల్లో విద్య పూర్తి చేసిన అభ్యాసకులు**
- **2,000 మందికిపైగా మహిళా నిపుణులు**
- **15 దేశాలకు చెందిన అంతర్జాతీయ అభ్యాసకులు**

**హైదరాబాద్, సిరి న్యూస్:**

బిట్స్ పిలానీ వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్ (డబ్ల్యూఐఎల్‌పీ) స్నాతకోత్సవం2026లో రికార్డు స్థాయిలో 15,153 మంది ఉద్యోగ నిపుణులు డిగ్రీలు అందుకున్నారు. 30 ప్రత్యేక విభాగాల్లో విద్యను పూర్తి చేసిన వారికి పట్టాలు ప్రదానం చేశారు. గతేడాదితో పోలిస్తే ఈసారి పట్టభద్రుల సంఖ్య దాదాపు రెట్టింపు కావడం విశేషం.

**ఉద్యోగంతో పాటు ఉన్నత విద్య**

ఉద్యోగాల్లో కొనసాగుతూనే ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే నిపుణుల కోసం డబ్ల్యూఐఎల్‌పీని రూపొందించారు. తరగతి గది విద్యను పరిశ్రమ అవసరాలు, వాస్తవ ఉద్యోగ అనుభవాలతో అనుసంధానించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. దీంతో ఉద్యోగానికి అంతరాయం లేకుండా కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుంది.

హైదరాబాద్‌లోని బిట్స్ పిలానీ ప్రాంగణంలో నిర్వహించిన స్నాతకోత్సవానికి డిక్సన్ టెక్నాలజీస్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అతుల్ బి. లాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బిట్స్ పిలానీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. రామ్‌గోపాల్ రావు, ఆఫ్‌క్యాంపస్ ప్రోగ్రామ్స్ అండ్ ఇండస్ట్రీ ఎంగేజ్‌మెంట్ డైరెక్టర్ఇన్‌ఛార్జ్ ప్రొఫెసర్ ఎస్. గురునారాయణన్ తదితరులు పాల్గొన్నారు.

**విభిన్న రంగాల నుంచి**

ఈ బ్యాచ్‌లో 46 శాతం మంది సాంకేతిక, డిజిటల్ రంగాలకు చెందినవారు కాగా, 35 శాతం మంది ఇంజనీరింగ్, తయారీ, మౌలిక సదుపాయాల రంగాల్లో పనిచేస్తున్నారు. 2,000 మందికిపైగా మహిళా నిపుణులు, 167 మంది వైద్యులు, 60 మంది రక్షణ సిబ్బంది కూడా పట్టాలు పొందారు. 15 దేశాలకు చెందిన 80 మందికిపైగా అంతర్జాతీయ అభ్యాసకులు ఈ బ్యాచ్‌లో ఉండటం కార్యక్రమం విస్తృతిని చాటింది.

**నిరంతర విద్యకు ప్రాధాన్యం**

బిట్స్ పిలానీ ఛాన్సలర్ కుమార్ మంగళం బిర్లా మాట్లాడుతూ.. ఉద్యోగం, విద్య మధ్య ఉన్న సాంప్రదాయ విభజన తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగంలో కొనసాగుతూనే విద్యా సామర్థ్యాలను పెంచుకోవడం వ్యక్తులతో పాటు దేశ ఉత్పాదకతకు ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం డబ్ల్యూఐఎల్‌పీలో 51 వేల మందికిపైగా అభ్యాసకులు నమోదు చేసుకున్నారని, 32 దేశాల్లో 1.5 లక్షలకుపైగా పూర్వ విద్యార్థులతో విస్తృత నెట్‌వర్క్ ఉందని తెలిపారు. వేగంగా మారుతున్న సాంకేతిక రంగంలో ఉద్యోగులు నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని అతుల్ బి. లాల్ అన్నారు. హైటెక్ తయారీ, ఎలక్ట్రానిక్స్ రూపకల్పన, డిజిటల్ మౌలిక సదుపాయాల్లో నైపుణ్యం కలిగిన ప్రతిభకు డిమాండ్ పెరుగుతోందన్నారు.

## పార్లమెంట్ ప్రొరోగేషన్‌పై ఉత్కంఠ

**న్యూఢిల్లీ, ఆగస్టు 24, సిరి న్యూస్:**

పార్లమెంట్ ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడి పది రోజులు దాటినా వర్షాకాల సమావేశాలను కేంద్ర ప్రభుత్వం ఇంకా అధికారికంగా ముగించలేదు. లోక్‌సభ, రాజ్యసభలను నిరవధికంగా వాయిదా వేసినప్పటికీ ప్రొరోగేషన్ ఉత్తర్వులు వెలువడకపోవడంతో కేంద్రం తదుపరి వ్యూహంపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. రాష్ట్రపతి నుంచి ప్రొరోగేషన్ ఉత్తర్వులు రాకపోవడం వెనుక కారణమేంటన్న దానిపై ఆసక్తి నెలకొంది.

**వాయిదా.. ప్రొరోగేషన్ వేర్వేరు**

పార్లమెంట్ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేయడాన్ని అడ్జర్న్‌మెంట్ సైన్ డై అంటారు. అయితే రాష్ట్రపతి అధికారికంగా సమావేశాలను ముగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పుడే ప్రొరోగేషన్ పూర్తవుతుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వ సిఫార్సుతో రాష్ట్రపతి పార్లమెంట్ సమావేశాలను పిలవడం, ముగించడం జరుగుతుంది. సాధారణంగా ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడిన కొద్ది రోజుల్లోనే ప్రొరోగేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈసారి మాత్రం పది రోజులు గడిచినా ఉత్తర్వులు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**మహిళా రిజర్వేషన్‌పై చర్చ**

ప్రొరోగేషన్ జాప్యానికి అధికారిక కారణం వెల్లడికాకపోయినా మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన రాజ్యాంగ సవరణపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు అవసరమైన సవరణను కేంద్రం తీసుకురావచ్చనే ప్రచారం జరుగుతోంది. అయితే జనగణన, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం రిజర్వేషన్లు అమల్లోకి వచ్చేలా ప్రస్తుత నిబంధనలు ఉన్నాయి. దీంతో డీలిమిటేషన్ అంశం కీలకంగా మారింది.

**దక్షిణాది రాష్ట్రాల అభ్యంతరాలు**

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే జనాభా నియంత్రణలో ముందున్న దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా మొత్తం లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ప్రత్యామ్నాయ మార్గంపై కేంద్రం కసరత్తు చేస్తోందన్న చర్చ సాగుతోంది. ప్రస్తుత ప్రాతినిధ్యం దెబ్బతినకుండా సీట్ల సంఖ్యను పెంచే ప్రతిపాదనపై పరిశీలన జరుగుతున్నట్లు సమాచారం.

**ప్రత్యేక సమావేశంపై ఊహాగానాలు**

స్వాతంత్ర్యదినోత్సవం తర్వాత రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చేందుకు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందన్న ప్రచారం గతంలోనే జరిగింది. ప్రొరోగేషన్ ఆలస్యం కావడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. అయితే ప్రత్యేక సమావేశాలపై కేంద్రం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కీలక బిల్లుకు అవసరమైన సంఖ్యాబలాన్ని సమీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయా అన్న చర్చ మాత్రం కొనసాగుతోంది.



**కాంగ్రెస్ ప్రశ్నలు**

ప్రొరోగేషన్ ఉత్తర్వులు ఎందుకు జారీ చేయలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రశ్నించారు. సాధారణంగా లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడిన కొద్ది రోజుల్లోనే ఈ ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌తో ముడిపడిన రాజ్యాంగ సవరణను ప్రత్యేక సమావేశంలో ఆమోదించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా మూడింట రెండొంతుల మెజార్టీ కోసం ప్రయత్నిస్తున్నారా అని ప్రశ్నించారు.

# మళ్లీ సిద్ధమైన జైషే ఉగ్ర స్థావరం!

- **ఆపరేషన్ సిందూర్‌లో దెబ్బ..**
- **15 నెలల తర్వాత పునర్నిర్మాణం**
- **పాక్ ప్రభుత్వమే నిధులిచ్చినట్లు సమాచారం**
- **బహావల్పూర్‌లోని మార్కజ్ సుభాన్ అల్లా పునర్నిర్మాణం**
- **గతేడాది మే 7న భారత్ దాడులతో ధ్వంసం**
- **రూ.25 కోట్ల పాక్ రూపాయల నిధులపై అనుమానాలు**
- **ప్రధాన హాల్ పునర్నిర్మాణానికి రూ.11 కోట్లు?**
- **మద్రసా, కమాండర్ల నివాసాల వద్దా పనులు**

**బహావల్పూర్, ఆగస్టు 24, సిరి న్యూస్:**

ఆపరేషన్ సిందూర్‌లో భారత దాడులతో ధ్వంసమైన జైషే మహ్మద్ ప్రధాన స్థావరం మళ్లీ సిద్ధమవుతున్నట్లు సమాచారం. పాకిస్థాన్‌లోని బహావల్పూర్‌లో ఉన్న మార్కజ్ సుభాన్ అల్లా కాంప్లెక్స్‌లో దెబ్బతిన్న భవనాలకు కొత్త మార్బుల్, ప్లాస్టర్, పెయింట్ వేస్తూ పునర్నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్మాణాలకు పాకిస్థాన్ ప్రభుత్వం సుమారు రూ.25 కోట్ల పాక్ రూపాయలు అందించినట్లు సమాచారం.

**ఆపరేషన్ సిందూర్‌లో కీలక దెబ్బ**

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 2025 మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పీఓకే, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, శిక్షణ కేంద్రాలు, కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించింది. ఇందులో బహావల్పూర్‌లోని జైషే మహ్మద్ మార్కజ్ సుభాన్ అల్లా ప్రధాన కార్యాలయం కూడా తీవ్రంగా దెబ్బతింది. ఈ దాడుల్లో జైషే అధినేత మసూద్ అజార్ బంధువులు మరణించినట్లు సమాచారం.

**భారీగా పునర్నిర్మాణ పనులు**

భారత దాడుల్లో దెబ్బతిన్న ప్రధాన హాల్‌కు సుమారు రూ.11 కోట్ల పాక్ రూపాయలు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. భవనంపై ఉన్న గోపురాలను తిరిగి నిర్మించడంతో పాటు గోడలకు కొత్త ప్లాస్టర్, పెయింట్, మార్బుల్ పనులు చేపట్టారు. దాడుల ఆనవాళ్లు కనిపించకుండా కాంప్లెక్స్‌ను పూర్తిగా పునరుద్ధరిస్తున్నట్లు సమాచారం.

**మద్రసా, నివాస ప్రాంతాల్లోనూ పనులు**

ప్రధాన కార్యాలయానికి ఆనుకుని ఉన్న మద్రసా అల్ సబీర్, జైషే కమాండర్ల నివాస ప్రాంతాలు కూడా దాడుల్లో దెబ్బతిన్నాయి. ఆయా ప్రాంతాల్లోనూ కొత్త నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో జైషే మహ్మద్ కార్యకలాపాలకు ఉపయోగించే కీలక మౌలిక వసతులను తిరిగి ఏర్పాటు చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**18 ఎకరాల్లో విస్తరించిన స్థావరం**

మార్కజ్ సుభాన్ అల్లా అంతర్జాతీయ సరిహద్దుకు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. 18 ఎకరాల్లో విస్తరించిన ఈ కాంప్లెక్స్‌ను ఉస్మాన్‌ఓఅలీ క్యాంపస్ అని కూడా పిలుస్తారు. ఇందులో మసీదుతో పాటు జైషే మహ్మద్‌కు సంబంధించిన పలు నిర్మాణాలు ఉన్నాయి.

**నిషేధం ఉన్నా కొనసాగుతున్న కార్యకలాపాలు**

పాకిస్థాన్ ప్రభుత్వం 2002లో జైషే మహ్మద్‌పై నిషేధం విధించినప్పటికీ, ఆ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 2001 పార్లమెంట్ దాడి, 2016 పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై దాడి, 2019 పుల్వామా ఉగ్రదాడుల్లో జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్లు భారత్ పేర్కొంది. తాజాగా దాడులతో ధ్వంసమైన స్థావరాన్ని తిరిగి నిర్మిస్తున్నట్లు వస్తున్న సమాచారం.. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థలపై అనుసరిస్తున్న వైఖరిపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తుతోంది.

# గుమ్మడిదల మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధికి శ్రీకారం



- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యగోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల, ఆగస్టు 23 (సిరి న్యూస్):**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు వేగం పుంజుకోనుంది. మున్సిపాలిటీ పరిధిలో సీఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈనెల 24న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య తెలిపారు. ఆదివారం సిరి న్యూస్ ప్రతినిధితో వైస్ చైర్మన్ సంధ్య మాట్లాడుతూ సోమవారం ఉదయం 8 గంటలకు గుమ్మడిదల పురపాలక సంఘం కేంద్రంలో సీఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం బొంతపల్లిలో సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న రెండు వాటర్ ట్యాంకుల పనులకు, వీరన్నగూడెంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు కూడా ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన రహదారులు, తాగునీటి సదుపాయాలు తదితర మౌలిక వసతులు మెరుగుపడేలా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్లు చెప్పారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా చేపడుతున్న పనులతో ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగనున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు కూడా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



# శబరిమల అయ్యప్ప జిల్లా కమిటీ సభ్యులుగా గురు స్వాములు...

**హత్నూర, ఆగస్టు 23,(సిరి న్యూస్)**

శబరిమల అయ్యప్ప సేవా సమాజం సంగారెడ్డి జిల్లా నూతన కమిటీలో హత్నూర మండలానికి చెందిన గురుస్వాములు గణేష్, ఆంజనేయులు గౌడ్ లకు అవకాశం దక్కింది. జిల్లా కమిటీ సభ్యులుగా హత్నూర గ్రామానికి చెందిన గురు స్వామి ఆంజనేయులు గౌడ్, దౌల్తాబాద్ గ్రామానికి చెందిన గణేష్ గురు స్వాములకు జిల్లా కమిటీ సభ్యులుగా నియమిస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి గురు స్వామి తోపాటు రాష్ట్ర కమిటీ నాయకులు నియామక పత్రాన్ని అందజేయడంతో పాటు శాలువా మెమెంటో తో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా కమిటీ సభ్యులుగా నియమితులైన స్వాములు మాట్లాడుతూ శబరిమల అయ్యప్ప సేవా సమాజం జిల్లా కమిటీలో అవకాశం కల్పించినందుకు రాష్ట్ర జిల్లా కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే హత్నూర మండల స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. అయ్యప్ప సేవా సమాజం తరపున సామాజిక కార్యక్రమాలు, ధార్మిక కార్యక్రమాలు సైతం నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు సుధాకర్ గౌడ్ గురుస్వామి, చంద్రశేఖర్ గురుస్వామి, జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పాలకమండలి పాల్గొన్నారు.



# మద్యం మత్తులో యువకుడి బలవన్మరణం..

- ఉరివేసుకున్న గట్టు సాయికిరణ్ (25)..
- కేసు నమోదు.. దర్యాప్తు చేస్తున్న పోలీసులు..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (సిరి న్యూస్)**

మద్యం మత్తులో ఆత్మహత్యకు పాల్పడతానంటూ కుటుంబ సభ్యులను భయపెట్టిన యువకుడు చివరకు బలవన్మరణానికి పాల్పడిన ఘటన మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొరల బంగ్లా ప్రాంతంలో చోటు చేసుకుంది.

దొరల బంగ్లా నివాసి గట్టు కుమారి కుమారుడు గట్టు సాయికిరణ్ (25) ప్రభుత్వం మంజూరు చేసిన రెండు పడక గదుల ఇంట్లో నివసిస్తున్నాడు. ఆదివారం ఉదయం సాయికిరణ్ మద్యం తాగి ఉరివేసుకుంటానంటూ బెదిరిస్తున్న విషయాన్ని అతని సోదరి గాయత్రి తల్లి కుమారికి తెలిపింది. దీంతో కుమారి కుటుంబ సభ్యులు, స్థానికులతో కలిసి సాయికిరణ్ ఇంటికి చేరుకున్నారు. తలుపులు కొట్టినా స్పందన లేకపోవడంతో కిటికీ అద్దాలు పగలగొట్టి చూడగా ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లేసరికి అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గతంలో కూడా సాయికిరణ్ ఆత్మహత్య చేసుకుంటానంటూ బెదిరించేవాడని తల్లి కుమారి పోలీసులకు తెలిపింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమారి ఫిర్యాదు మేరకు మందమర్రి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## నిజాం పాలన నుండి నేటివరకు

# ఒకే వేదికలో విద్యుత్ చరిత్ర!

- టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో పవర్ ఎగ్జిబిషన్!
- ప్రజలను ఆకట్టుకుంటున్న ప్రదర్శన

**తెలంగాణ బ్యూరో సిరి న్యూస్:**

తెలంగాణ విద్యుత్ శాఖలో నిజాం కాలంనుండి నేటి వరకు జరిగిన మార్పులు సాధించిన విజయాలు ఒకే వేదికలో నిక్షిప్తం చేసారు. ప్రజలకు విద్యుత్ వ్యవస్థపై గతంలో ఉన్న పరిస్థితులను ప్రస్తుత మార్పులను తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన పవర్ ఎగ్జిబిషన్-2026 ప్రజలను విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 120 ఏళ్ల నుండి ఇప్పటివరకు విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు పై ప్రజలకు కళ్ళకు కట్టినట్టు చూపించేందుకు ఏర్పాటు చేసిన చరిత్రను ప్రజలకు దక్షిణ మండలి విద్యుత్ సంస్థ సీఎండీ జితేష్ వి పాటిల్ చేసిన కృషి ఈ ప్రదర్శన లో కనపడింది. హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వేదికగా టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవర్ ఎగ్జిబిషన్-2026 విద్యార్థులు, యువత, వినియోగదారులు మరియు సాధారణ ప్రజలకు విశేష ఆకర్షణగా నిలుస్తోంది. విద్యుత్ వినియోగం, భద్రత, సాంకేతిక పరిణామాలు, విద్యుత్ రంగ చరిత్రపై సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

ఈ ప్రదర్శనలో విద్యుత్ వినియోగ విధానాలు, విద్యుత్ భద్రతా ప్రమాణాలు, విద్యుత్ పొదుపు మార్గాలు, పునరుత్పాదక ఇంధన వనరులు, స్మార్ట్ మీటరింగ్ వ్యవస్థలు, ఆధునిక విద్యుత్ పంపిణీ సాంకేతికతలు, విద్యుత్ రంగంలో చోటుచేసుకున్న మార్పులు వంటి అంశాలను ప్రజలకు వివరంగా తెలియజేస్తున్నారు.

**నేటి తరానికి అవగాహనా కోసమే:**

తెలంగాణలో విద్యుత్ వ్యవస్థ ఎప్పుడు ఏర్పాటయింది. ఆ తర్వాత ఎలా అభివృద్ధి చెందింది అనే విషయాలను విద్యార్థులు మరియు యువత ప్రత్యక్షంగా తెలుసుకునేలా ప్రత్యేక నమూనాలు, ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. తద్వారా అప్పుడు ప్రజలకు విద్యుత్ ఎలా సరఫరా అయ్యేది. విద్యుత్ జెనరేషన్ వ్యవస్థ ఎలా ఉండేది అన్న విషయం అవగతం అయ్యేలా ప్రదర్శనలో నమూనాలు ఏర్పాటు చేసారు. అలాగే ప్రస్తుతం సాంకేతికతను వినియోగించుకొని విద్యుత్ శాఖ ఎంత మేరా ప్రగతి సంధించిదన్న వాస్తవాలను వివరిస్తున్నారు.హైదరాబాద్ విద్యుత్ వ్యవస్థ 120 ఏళ్ల క్రితం నిజాం పాలనలో ప్రారంభమై అప్పటి విద్యుత్ సేవల నుంచి నేటి డిజిటల్, స్మార్ట్ గ్రిడ్ ఆధారిత విద్యుత్ పంపిణీ వ్యవస్థ వరకు జరిగిన పరిణామాలను చిత్రాలు, నమూనాలు, చారిత్రక పత్రాలు మరియు సమాచార ప్రదర్శనల ద్వారా వివరిస్తున్నారు.

**హైదరాబాద్ విద్యుత్ చరిత్ర !**

1910 అక్టోబర్‌లో హైదరాబాద్ స్టేట్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ ద్వారా డీజిల్ జనరేటర్ల సహాయంతో గృహాలు, వీధి దీపాలకు పరిమిత విద్యుత్ సరఫరా ప్రారంభమైంది. అనంతరం నగరంలోని మింట్, బండ్ ప్రాంతాల్లో విద్యుదీకరణ చేపట్టడంతో పాటు సబ్‌స్టేషన్ల ఏర్పాటు జరిగింది. 1920లో 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో మింట్ కాంపౌండ్‌లో హుస్సేన్‌సాగర్ థర్మల్ పవర్ స్టేషన్ స్థాపించబడింది. ఇది హైదరాబాద్ పారిశ్రామికాభివృద్ధికి, ముఖ్యంగా సనత్‌నగర్ ప్రాంత అభివృద్ధికి కీలకంగా దోహదపడింది.

**1920–1959: విస్తరణ మరియు సమీకరణ దశ**

ఈ కాలంలో విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలు విస్తరించాయి. 1948లో హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనం కావడంతో విద్యుత్ వ్యవస్థ ప్రభుత్వ ఆధీనంలోని విస్తృత పరిపాలనా వ్యవస్థలో భాగమైంది. గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాలు కూడా వేగం పుంజుకున్నాయి.

**1959–1998: ఏపీఎస్ఈబి**

1959 ఏప్రిల్ 1న ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఏర్పాటైంది. ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ బాధ్యతలను ఒకే సంస్థ నిర్వహించడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ మౌలిక సదుపాయాలు గణనీయంగా విస్తరించాయి. అయితే సాంకేతిక నష్టాలు, విద్యుత్ చోరీ, ఆర్థిక సవాళ్లు కూడా ఈ దశలో పెరిగాయి.

**1998–2014: విద్యుత్ సంస్కరణలు – పునర్వ్యవస్థీకరణ దశ**

1998లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణల చట్టం అమలులోకి రావడంతో విద్యుత్ రంగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఏపీఎస్ఈబి ను విభజించి ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ సంస్థలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. జెన్కో ,ట్రాన్స్కో, పాటు వివిధ డిస్కమ్‌లు ఏర్పాటు చేసారు.హైదరాబాద్ మరియు దక్షిణ తెలంగాణ ప్రాంతం అప్పటి ఏపీసీపీడీసీఎల్ పరిధిలోకి ఉండేది.

**2014–2026: టీజీఎస్పీడీసీఎల్ పునరుజ్జీవనం మరియు డిజిటల్ పరివర్తన దశ**

2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో తెలంగాణ రాష్ట్ర దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ టీజీఎస్పీడీసీఎల్ ఏర్పడింది. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ డిస్కం ప్రస్తుతం దక్షిణ తెలంగాణలోని 15 జిల్లాల్లో కోట్లాది వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తోంది.

విద్యుత్ సరఫరా నాణ్యత పెంపు, అంతరాయాల తగ్గింపు, విద్యుత్ నష్టాల నియంత్రణ, సౌర విద్యుత్ ప్రోత్సాహం, స్మార్ట్ మీటరింగ్, డిజిటల్ సేవలు, 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా, వ్యవసాయ ఫీడర్ల విభజన వంటి ఆధునిక కార్యక్రమాలను సంస్థ విజయవంతంగా అమలు చేస్తోంది. ఈ పవర్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యుత్ చరిత్ర, వినియోగం, భద్రత, భవిష్యత్ సాంకేతికతలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించడమే లక్ష్యమని టీజీఎస్పీడీసీఎల్ అధికారులు తెలిపారు. చారిత్రక వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆధునిక విద్యుత్ భవిష్యత్తు వైపు ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

# గీతం పూర్వ విద్యార్థిని మేఘనా రెడ్డికి రెండు జాతీయ మానవతా పురస్కారాలు

**పటాన్ చెరు, ఆగస్టు 23, (సిరి న్యూస్):**





భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన జాతీయ మానవతా సదస్సు, అవార్డులు 2026లో రెండు ప్రతిష్టాత్మక పురస్కారాలను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని మేఘనా రెడ్డి కొల్లి అందుకున్నారు. సుస్థిర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమాజ పరివర్తనకు ఆమె చేసిన కృషికి గాను మేఘనకు 'యంగ్ సోషల్ వర్కర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం ప్రదానం చేశారు. ఆమె సంస్థ, ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్ (ఎం.ఆర్.ఎఫ్.ఎఫ్), 'బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ - సస్టైనబుల్ సోషల్ ఇంపాక్ట్' (సుస్థిర సామాజిక ప్రభావంలో ఈ ఏడాది మేటి స్వచ్ఛంద సంస్థ) పురస్కారంతో కూడా సత్కరించారు. భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మినీరత్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్.ఈ.సీ.ఎల్) నిర్వహించిన ఈ సదస్సు, మానవతా సేవ, దేశ నిర్మాణానికి గణనీయమైన కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలను గుర్తించింది.

గీతం నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో పట్టభద్రురాలై, ఐఐఎం నుంచి ఎంబీఏ పూర్తి చేసిన మేఘన, ఎం.ఆర్. ఫ్యూచర్ ఫౌండషన్ కు ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీగా పని చేస్తున్నారు. ఆమె నాయకత్వంలో, ఎం.ఆర్.ఎఫ్.ఎఫ్. ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణ సుస్థిరత, సామాజిక న్యాయం, మానసిక ఆరోగ్యం, జీవనోపాధి ప్రోత్సహం, సామాజిక అభివృద్ధి రంగాలలో ప్రభావవంతమైన కార్యక్రమాలను చేపట్టింది. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కింద క్షయవ్యాధి పోషకాహార సహాయ కార్యక్రమంతో పాటు, గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, అక్షరాస్యత, బలహీన వర్గాలకు మద్దతు ఇచ్చే కార్యక్రమాలు కూడా దీని ముఖ్య కార్యక్రమాలలో ఉన్నాయి. ఈ రెండు జాతీయ పురస్కారాలు మేఘన వ్యక్తిగత నాయకత్వాన్ని, అలాగే ఎం.ఆర్.ఎఫ్.ఎఫ్. నిరంతర సామాజిక ప్రభావాన్ని గుర్తిస్తున్నాయి. మరింత సమ్మిళిత, సుస్థిర సమాజాన్ని నిర్మించడంలో యువత నేతృత్వంలోని కార్యక్రమాల పెరుగుతున్న పాత్రను ఇవి నొక్కి చెబుతున్నాయి.

# విద్య విప్లవంలో గూడెం మార్క్

- సర్కారు చదువు బంగారు భవిష్యత్తు
- ఆధునీకరణ బాటలో అమీన్పూర్
- ఫ్రీ ప్రైమరీ నుండి ఇంటర్ వరకు ఉచిత చదువుల పండగ
- 100 కోట్ల రూపాయలతో రెండు నూతన పాఠశాలలు
- మాటల్లో కాదు చేతల్లో

**సర్కారు చదువుకు జీవం పోసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**అమీన్పూర్ ఆగస్టు 23 సిరి న్యూస్**

అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ, డివిజన్లలో గల పేద మధ్యతరగతి విద్యార్థులకు అతి త్వరలో అత్యధిక వసతులతో కూడిన క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలు అందుబాటులోకి రానున్నాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. 100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అమీన్పూర్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం, నవ్య రోడ్డులో నూతన పాఠశాలలకు, కిష్టారెడ్డి పేటలో ఉన్నత పాఠశాల నవీనీకరణ పనులకు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు ఆర్థిక భారం కాకుండా ఫ్రీ ప్రైమరీ అంగన్వాడి స్థాయి నుండి ఇంటర్మీడియట్ వరకు రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన విద్యను అందించాలన్న , తపనతో ప్రభుత్వం క్యూర్ అర్బన్ రీజియన్ (CURE) పరిధిలో ఆధునిక వసతులతో క్యూర్ అర్బన్ స్కూల్స్ నిర్మిస్తోందని తెలిపారు. వీటి నిర్మాణం ద్వారా ఒకే ప్రాంగణంలో ఫ్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందించిన సాధ్యమవుతుందని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఆట స్థలాలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, అత్యాధునిక ల్యాబ్‌లు, లైబ్రరీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అతి త్వరలో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణ, TGEWDIC ఈఈ శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సుధాకర్, సీనియర్ నాయకులు గోపాల్, కృష్ణ, జగదీష్, సునీత, శ్రీనివాస్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు..





# జాతీయ రహదారిపై ప్రమాదకరంగా చెట్ల కొమ్మలు

- మూలమలుపుల వద్ద కనిపించని ఎదురుగా వచ్చే వాహనాలు
- రాత్రివేళల్లో వాహనదారులకు తప్పని ఇబ్బందులు
- ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్

**గుమ్మడిదల, ఆగస్టు 23 (సిరి న్యూస్):**



గుమ్మడిదల నుంచి నర్సాపూర్ వైపు వెళ్లే జాతీయ రహదారి 765డిపై చెట్ల కొమ్మలు రహదారిపైకి వాలిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గం అటవీ ప్రాంతం గుండా సాగుతుండటంతో రహదారి వెంట భారీగా పెరిగిన చెట్ల కొమ్మలు రోడ్డు వైపునకు విస్తరించాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడటంతో పాటు ప్రమాదాల ముప్పు పొంచి ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మూలమలుపుల వద్ద మరింత ప్రమాదం**

రహదారిలోని పలు మూలమలుపుల వద్ద చెట్ల కొమ్మలు, కొమ్మల విస్తరణ కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు ముందుగానే కనిపించకపోవడంతో డ్రైవర్లు అప్రమత్తంగా వాహనాలు నడపాల్సి వస్తోంది. ముఖ్యంగా రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే వాహనాల లైట్లకు తోడు రహదారిపైకి వాలిన చెట్ల కొమ్మలు కనిపించకపోవడంతో ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని వాహనదారులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు వాహనాల పైభాగానికి తగిలేంతగా రహదారిపైకి వాలిపోయాయని, భారీ వాహనాలు వెళ్లే సమయంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

**అధికారులు స్పందించాలి**

జాతీయ రహదారి 765డిపై ప్రమాదకరంగా రహదారిపైకి విస్తరించిన చెట్ల కొమ్మలను గుర్తించి తొలగించడంతో పాటు, మూలమలుపుల వద్ద రహదారికి అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించి వాహనదారులకు స్పష్టమైన దృశ్యమానత కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు. జాతీయ రహదారి సంబంధిత అధికారులు, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా రహదారిని పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను గుర్తించాలని, అవసరమైన చోట ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి చెట్ల కొమ్మలను తొలగిస్తే వాహనదారులకు భద్రత కల్పించినట్లవుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి 765డీ రహదారిపై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



## శ్రావణ మాసంలో భక్తులతో కిటకిటలాడిన వీరభద్రస్వామి ఆలయం

**గుమ్మడిదల, ఆగస్టు 23 (సిరి న్యూస్ ):**

శ్రావణ మాసం సందర్భంగా గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సెలవు దినం కావడంతో పరిసర ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. వర్షం కురుస్తున్నప్పటికీ భక్తుల రాక కొనసాగింది. ఈ సందర్భంగా వీరభద్రస్వామి గర్భగుడిలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, అమ్మవారి సన్నిధిలో మహిళలు కుంకుమార్చనలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రావణ మాసం కావడంతో ఆలయంలో ఉదయం నుంచే భక్తుల సందడి నెలకొంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయానికి శ్రావణ మాసంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. దర్శనం సమయంలో భక్తులు క్యూ లైన్ లో కాస్త ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు బారులు తీరి స్వామివారి దర్శనం చేసుకోవడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి..

- నల్ల పోచమ్మ, ఎల్లమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు
- భక్తులకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు

**రామచంద్రాపురం, ఆగస్టు 23 (సిరి న్యూస్) :**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని భారతి నగర్ డివిజన్ బాంబే కాలనీలో శ్రీ నల్ల పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బోనాల వేడుకల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ వార్డు సభ్యుడు గిరి ఏర్పాటు చేసిన పాలారం బండిలో పాల్గొని భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగ సందర్భంగా భక్తులకు, స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సర్కిల్ మాజీ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నర్సింహ, సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం

- సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం అభినందనీయం
- ఉస్మాన్‌నగర్ బి మ్యాక్ సొసైటీలో రోడ్డు పనులకు శంకుస్థాపన

**రామచంద్రాపురం, ఆగస్టు 23 (సిరి న్యూస్):**

కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఉస్మాన్‌నగర్ బి మ్యాక్ సొసైటీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం సాయంత్రం ఆయన శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్టి ఉమేష్ సొంత నిధులతో చేపట్టనున్న ఈ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి మ్యాక్ సొసైటీ కాలనీ ప్రజల సంక్షేమానికి అండగా ఉంటున్నామని తెలిపారు. కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను ఇప్పటికే పరిష్కరించినట్లు చెప్పారు. కాలనీ అభివృద్ధి కోసం సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, రవీందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, శ్రీశైలం, శ్రీపాల్ రెడ్డి, సాగర్, కాలనీ అధ్యక్షుడు సంజీవ్ ప్రసాద్, మాధవరావు, ఏడుకొండలు, ప్రభాకర్ రెడ్డి, వాసుదేవరావు, శివ నారాయణ, గోవర్ధన్, సందీప్ రెడ్డి, సూర్య పాల్గొన్నారు.

## నేడు మెదక్ పట్టణంలో పీఏసీ సమావేశం కాంగ్రెస్ బలోపేతానికి కీలక నిర్ణయాలపై చర్చ

- కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్

**కొల్చారం, ఆగస్టు 23 (సిరి న్యూస్:)**



మెదక్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నాడు ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పీఏసీ సమావేశం నిర్వహించనున్నట్లు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ తెలిపారు. ఈ సమావేశానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ నర్సింహ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, జహీరాబాద్ ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్‌తో పాటు ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జిలు హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశానికి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని నాగులగారి మల్లేశం గౌడ్ పిలుపునిచ్చారు.

# మందమర్రి యువకుడికి గోల్డ్ మెడల్..

- శివ సాయి ప్రతిభకు బంగారు పతకం..
- విద్యుత్, ఎలక్ట్రానిక్స్‌లో సత్తా..
- అభినందించిన మందమర్రి ప్రజలు..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**ఆగస్టు 23 (సిరి న్యూస్)**






ఇంజనీరింగ్ విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించిన కార్యక్రమంలో మందమర్రికి చెందిన జోర్రిగల శివ సాయి సత్తా చాటారు. హైదరాబాద్‌లోని ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పట్టభద్రుల దినోత్సవంలో శివ సాయి విద్యుత్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలు, పట్టాలను ప్రదానం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం ముఖ్య అతిథిగా, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి గౌరవ అతిథిగా హాజరై విద్యార్థులకు పతకాలు, పట్టాలను అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అతిథులు సూచించారు. విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుని సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. శివ సాయి బంగారు పతకం సాధించడంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, మందమర్రి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.





## ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం జిల్లా కన్వీనర్‌గా ఎ. రాంబాబు

- జిల్లా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కృషి

**జోగిపేట, ఆగస్టు 23, (సిరి న్యూస్):**

తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. సికింద్రాబాద్ బోయిగూడలోని ముదిరాజ్ భవన్‌లో ఆదివారం తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.సంఘం వ్యవస్థాపకులు నీలకంఠం ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం పాల్గొంది. ఈ సందర్భంగా సంఘాన్ని జిల్లాల వారీగా విస్తరించే క్రమంలో వివిధ జిల్లాలకు కన్వీనర్లను ఏకగ్రీవంగా నియమించారు.అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా జోగిపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎ. రాంబాబు ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా నియమించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి రాంబాబు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. జిల్లాలోని ముదిరాజ్ జర్నలిస్టులను సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు. త్వరలోనే సంగారెడ్డి జిల్లాకు తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని రాంబాబు వెల్లడించారు.జిల్లాలోని ముదిరాజ్ జర్నలిస్టులందరినీ సంఘం పరిధిలోకి తీసుకువచ్చి, వారి సమస్యలపై సమిష్టిగా పోరాడేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.

# పారిశ్రామికవాడలో సిగ్నల్ కష్టాలు

- జియోతో పాటు ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకూ తప్పని ఇబ్బందులు
- అధికారులు స్పందించాలని ప్రజల విజ్ఞప్తి

**గుమ్మడిదల, ఆగస్టు 23 (సిరి న్యూస్):**


సెల్‌ఫోన్ ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో అత్యంత కీలకంగా మారిన ప్రస్తుత కాలంలో మొబైల్ సిగ్నల్ సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా గుమ్మడిదల పారిశ్రామికవాడ ప్రాంతంలో మొబైల్ నెట్‌వర్క్ సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో వివిధ నెట్‌వర్క్‌ల వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. పారిశ్రామిక ప్రాంతంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గుమ్మడిదల పరిసరాల్లో వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు, స్థానిక ప్రజలు సెల్‌ఫోన్ సేవలపై ఆధారపడుతున్నారు. అత్యవసర సమాచారం, ఉద్యోగ సంబంధిత వ్యవహారాలు, ఆన్‌లైన్ సేవలు, బ్యాంకింగ్, విద్య, వైద్య సేవలు తదితర అనేక అవసరాలకు మొబైల్ నెట్‌వర్క్ తప్పనిసరిగా మారింది. అయితే ఈ ప్రాంతంలో తరచూ సిగ్నల్ బలహీనంగా ఉండటం, కాల్స్ మధ్యలోనే ఆగిపోవడం, మాట్లాడేటప్పుడు అవతలి వ్యక్తి స్వరం స్పష్టంగా వినిపించకపోవడం, డేటా సేవలు నెమ్మదించడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు.

**జియో వినియోగదారులకు తప్పని తిప్పలు**

జియో నెట్‌వర్క్ సిగ్నల్ సక్రమంగా అందకపోవడంతో ఆ సంస్థ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. జియోతో పాటు ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్ తదితర నెట్‌వర్క్‌ల వినియోగదారులు కూడా కొన్ని ప్రాంతాల్లో సరైన సిగ్నల్ లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. పారిశ్రామికవాడలోని పలు ప్రాంతాల్లో సిగ్నల్ కోసం వినియోగదారులు బయటకు రావాల్సి వస్తోందని, కొన్నిసార్లు ఫోన్ మాట్లాడేందుకు అనుకూలమైన ప్రదేశం కోసం వెతకాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో ఫోన్ కలవకపోవడం మరింత ఆందోళనకు గురిచేస్తోందని చెబుతున్నారు.

**పారిశ్రామిక ప్రాంతానికి నెట్‌వర్క్ సౌకర్యం ఎప్పుడో?**

పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన ప్రాంతంలోనే మొబైల్ నెట్‌వర్క్ వ్యవస్థ ఇంత బలహీనంగా ఉండటం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, కార్మికులు, స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత టెలికాం సంస్థలు నెట్‌వర్క్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు, టెలికాం సంస్థల ప్రతినిధులు గుమ్మడిదల పారిశ్రామికవాడలో నెట్‌వర్క్ సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన చోట కొత్త టవర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రస్తుతం ఉన్న టవర్ల సామర్థ్యాన్ని పెంచాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సెల్‌ఫోన్ సిగ్నల్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, గుమ్మడిదల పారిశ్రామికవాడలో అన్ని నెట్‌వర్క్‌లకు మెరుగైన సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## కొత్త ఓటరుగా నమోదు చేసుకోండి

**మునిపల్లి, ఆగస్టు 23 (సిరి న్యూస్):**

18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత కలిగిన యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని విద్యార్థుల రాజకీయ పార్టీ సంగారెడ్డి జిల్లా నాయకుడు శరత్ కుమార్ పిలుపునిచ్చారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. ఓటరుగా నమోదు కానివారు ఎన్నికల సంఘం అధికారిక ఓటర్ సర్వీస్ పోర్టల్ లేదా ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా ఫారం-6లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అవసరమైన గుర్తింపు, చిరునామా ఆధారాలను సమర్పించి ఆన్‌లైన్‌లోనే ఓటరు నమోదును పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే సంబంధిత బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ) ను సంప్రదించి కూడా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని శరత్ కుమార్ తెలిపారు.

# భగీరథ నీటి సరఫరా ఎక్కడ

- **వారం రోజులుగా నీటి కోసం అన్నారం ప్రజల ఎదురుచూపులు**

**మెదక్, ఆగస్టు 23 సిరి న్యూస్**



మెదక్ జిల్లా పాపన్నపేట మండలం అన్నారం గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా వారం రోజులుగా నిలిచిపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటింటికీ తాగునీరు అందించాల్సిన మిషన్ భగీరథ అధికారులు సరఫరా నిలిచిపోవడానికి కారణమేంటో స్పష్టం చేయకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా నీరు రాకపోవడంతో గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మిషన్ భగీరథ అధికారులు సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పైపులైన్‌లో సమస్య ఉన్నా, సరఫరా వ్యవస్థలో సాంకేతిక లోపం ఉన్నా క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేస్తున్నప్పటికీ, వారం రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో పథకం అమలు తీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కనీసం నీటి సరఫరా ఎందుకు నిలిచిపోయిందో ప్రజలకు సమాచారం ఇవ్వకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మిషన్ భగీరథ అధికారులు అన్నారం గ్రామంలో పర్యటించి నీటి సరఫరా సమస్యను పరిశీలించాలని, లోపాలను గుర్తించి మరమ్మతులు చేపట్టి నీటిని పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఫర్నిచర్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం

- **అర్ధరాత్రి చెలరేగిన మంటలు**
- **దట్టమైన పొగతో భయాందోళన**
- **మంటలు ఇతర గోదాంలకు వ్యాపించకుండా చర్యలు**
- **షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని అంచనా**
- **భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం**

**హైదరాబాద్, ఆగస్టు 24, సిరి న్యూస్:**

హైదరాబాద్ నగరంలోని గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొగల్ కా నాలా సమీపంలోని ఫర్నిచర్ గోదాంలో ఆదివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గోదాంలో ఫర్నిచర్, ప్లైవుడ్, రసాయనాలు, ఇతర మండే వస్తువులు పెద్దమొత్తంలో ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. క్షణాల్లోనే దట్టమైన నల్లటి పొగలు కమ్ముకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

**రంగంలోకి అగ్నిమాపక సిబ్బంది**

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు పక్కనే ఉన్న గోదాంలు, ఇళ్లకు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. దట్టమైన పొగ కారణంగా సహాయక చర్యలకు ఇబ్బందులు ఎదురైనా సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

**కారణంపై దర్యాప్తు**

ప్రమాదానికి కచ్చితమైన కారణం ఇంకా నిర్ధారణ కాలేదు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగి ఉండొచ్చని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత నష్టం వివరాలు స్పష్టంగా తెలిసే అవకాశం ఉంది

# కాంగ్రెస్, బీజేపీ నాటకం తేటతెల్లం

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**


కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడిన నాటకం ద్రోహం తేటతెల్లం అయిందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌లపై సెంట్రల్ వాటర్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌తో కలిసి ఆడుతున్న నాటకం బహిర్గతం అయిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజ్‌తో సంబంధం లేకుండా కన్నెపల్లి పంపు హౌస్ ఆన్ చేయాలని కేటీఆర్ అనేక సార్లు చెప్పినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. చెప్పిన అబద్ధమే చెప్పుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌డీఎస్‌ఏ సాకు చెప్పిందని ఆరోపించారు. కమీషన్లకు అలవాటు పడ్డ ఈ ప్రభుత్వం లక్షలాది ఎకరాలకు నీళ్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు నుంచి నీళ్లు ఏ విధంగా దోచుకుంటున్నారో వాస్తవాలు ప్రజలకు చూపించామని.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పెట్టిన పోతిరెడ్డిపాడు బొక్కతో అంతులేకుండా నీళ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకెళ్తున్నదని ఆరోపించారు. గోదావరి, కృష్ణాలో ఈ ప్రభుత్వం ద్రోహం చేస్తున్నదని అన్నారు. నీళ్లు ఇస్తే కరెంట్ కొనాలని పంటలు వేస్తే ఎరువులు ఇవ్వాల్సి వస్తుందని నీరు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. పంట కొంటే బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే దుర్మార్గమైన ఆలోచనలో ఉన్నదన్నారు. రైతులకు ఎల్‌నినో పెట్టిన శాపం కాదని.. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన శాపని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం నుంచి పట్టిసీమ నుంచి బ్రహ్మాండంగా నీళ్లు పోతున్నాయని.. కన్నెపల్లి పంపులు ఆన్ చేసి ఉంటే మల్లన్నసాగర్, కొండపోచమ్మ, రంగనాయక సాగర్ నిండేవని తెలిపారు. ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని కేసీఆర్‌కు క్షమాపణలు చెప్పి కన్నెపల్లి పంపులు ఆన్ చేయాలని డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్‌లో నీళ్లు ఉన్నాయని.. సాగర్ ఎడమ కాల్వ కింద ఉన్న రైతులకు నీళ్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సాగర్‌లో నీళ్లు ఉన్నాయో లేవో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అందులోకి దూకితే తెలుస్తుందని ఎద్దేవా చేశారు. నిషేధిత జాబితాలో కొందరి ఎమ్మెల్యేల భూములు ఉన్నాయని.. సీఎం, ఇద్దరు మంత్రులు సొంత పార్టీలో ఉండే ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఎంఐఎం మధ్యవర్తిత్వంతో లండన్‌లో కేటీఆర్, హరీశ్‌రావు, రేవంత్‌రెడ్డి కలిస్తే బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి ఫొటోలు బయట పెట్టొచ్చు కదా అని ప్రశ్నించారు. భూ భారతితో వచ్చిన సంక్షోభమే సీఎం, మంత్రుల మధ్య పంచాయితీ అని అన్నారు.

# రామచంద్రాపురంలో ఘనంగా ఓనం వేడుకలు..

- **వేడుకల్లో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**రామచంద్రాపురం, ఆగస్టు 23 (సిరి న్యూస్):**

రామచంద్రాపురం డివిజన్‌లోని ఎస్.ఎన్. రెడ్డి గార్డెన్స్‌లో శ్రీ నారాయణ సోషియో ఎడ్యుకేషనల్ అసోసియేషన్, ఎస్.ఎన్.డీ.పీ యోగం రామచంద్రాపురం శాఖ ఆధ్వర్యంలో ఓనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ కేరళ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఓనం పండుగ విశిష్టతను కొనియాడారు. వేడుకలను నిర్వహించిన నిర్వాహకులకు, పాల్గొన్న కుటుంబ సభ్యులకు ఓనం శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ సర్కిల్ మాజీ అధ్యక్షుడు పరమేష్ యాదవ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# నల్లవల్లిలో వైభవంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ

**గుమ్మడిదల, ఆగస్టు 23 (సిరి న్యూస్ ):**

గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా పోచమ్మ తల్లి బోనాల పండుగను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. పండుగను పురస్కరించుకుని గ్రామంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆలయాన్ని అందంగా అలంకరించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దీంతో నల్లవల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామంలో ఎటు చూసినా భక్తుల సందడి, బోనాల ఊరేగింపులతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.





# టాక్సిక్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో అపశ్రుతి





- **భద్రతా లోపాలతో ఇద్దరు యువకులకు గాయాలు**
- **సౌండ్ బాక్స్ పోల్ కూలడంతో ప్రమాదం**
- **యశ్ ప్రసంగిస్తుండగా ఘటన**
- **యూనివర్సిటీ యాజమాన్యంపై కేసు**
- **ఈవెంట్ మేనేజర్, చిత్ర యూనిట్‌పైనా కేసు**

**హైదరాబాద్, ఆగస్టు 24, సిరి న్యూస్:**

కన్నడ నటుడు యశ్ హీరోగా తెరకెక్కుతున్న 'టాక్సిక్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో అపశ్రుతి చోటుచేసుకుంది. హైదరాబాద్ మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో శనివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో భద్రతా లోపాల కారణంగా ఇద్దరు యువకులు గాయపడ్డారు. ఈ ఘటనపై పేట్‌బషీరాబాద్ పోలీసులు యూనివర్సిటీ యాజమాన్యం, ఈవెంట్ మేనేజర్, చిత్ర యూనిట్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**సౌండ్ బాక్స్ పోల్ కూలడంతో**

ప్రీ రిలీజ్ వేడుకకు అభిమానులు, విద్యార్థులు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో కొందరు యువకులు వేదికను చూసేందుకు ఫ్లడ్‌లైట్లు, భారీ సౌండ్ బాక్సులు ఏర్పాటు చేసిన ఇనుప పోల్స్‌పైకి ఎక్కారు. బరువు ఎక్కువ కావడంతో ఓ సౌండ్ బాక్స్ పోల్ ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో అక్కడ స్వల్ప తొక్కిసలాట చోటుచేసుకోగా ఇద్దరు యువకులు గాయపడ్డారు.

**యశ్ ప్రసంగం మధ్యలోనే**

ప్రమాదం జరిగిన సమయంలో యశ్ వేదికపై ప్రసంగిస్తున్నారు. ఘటనను గమనించిన వెంటనే ఆయన ప్రసంగాన్ని నిలిపివేసి పరిస్థితిపై ఆరా తీశారు. లైటింగ్ స్టాండ్లు, మైక్ పోల్స్‌పై ఉన్నవారు వెంటనే కిందకు దిగాలని అభిమానులను కోరారు. అక్కడున్న వారంతా సురక్షితంగా ఉన్నారా అని ఆందోళన వ్యక్తం చేశారు.

**పోలీసుల కేసు నమోదు**

సమాచారం అందుకున్న పేట్‌బషీరాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన ఇద్దరు యువకులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. భద్రతా ప్రమాణాలు, జన నియంత్రణ చర్యలను సక్రమంగా అమలు చేయలేదన్న ఆరోపణలపై యూనివర్సిటీ యాజమాన్యం, ఈవెంట్ మేనేజర్‌పై కేసు నమోదు చేశారు. చిత్ర యూనిట్‌పైనా కేసు నమోదు చేసి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

# నాయికపోడు సంఘం పగ్గాలు రాజన్నకు..

- **రాష్ట్ర అధ్యక్షుడిగా మేసినేని రాజన్న ఏకగ్రీవ ఎన్నిక..**
- **ప్రధాన కార్యదర్శిగా పోతిండ్ల శంకర్.. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గాండ్ల రాంచందర్..**
- **14 జిల్లాల ప్రతినిధుల సమక్షంలో నూతన కార్యవర్గం..**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (సిరి న్యూస్)**



ఆదివాసి నాయికపోడు సమాజ సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆదివాసి నాయికపోడు సేవా సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్క్‌భవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివాసి నాయికపోడు సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మేసినేని రాజన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పోతిండ్ల శంకర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా గాండ్ల రాంచందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ఎన్నికను 14 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు సీనియర్ నాయకులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర అధ్యక్షుడు మేసినేని రాజన్న మాట్లాడుతూ, నాయికపోడు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. సమాజ హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. నాయికపోడు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో 14 జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులతో పాటు సంఘం సీనియర్ నాయకులు, ప్రతినిధులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.



# ఇలా చేస్తే వర్షాల్లో ఇంటి అందం డబుల్!

వానా కాలం వచ్చిదంటే చాలు వీధులన్నీ బురదమయంగా మారుతాయి. ఎక్కడ చూసినా అపరిశుభ్ర వాతావరణం చిరాకు తెప్పిస్తుంది. ఫ్యామిలీతో సరదాగా బయటకు వెళ్లాలన్నా ఇబ్బందిగా ఉంటుంది. ఈ సమయంలో ఇంట్లో అయినా మంచి వాతావరణం ఉండాలి.. అప్పుడే కొంచెం ప్రశాంతంగా ఉండగల్గుతాం.. మరి ఈ వర్షా కాలంలో ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోవాలంటే ఏం చేయాలో చూసేయండి...

**డోర్ మ్యాట్స్.....**

డోర్ మ్యాట్స్ ఇంటి అందాన్ని పెంచుతాయి. ప్లాస్టిక్, జూట్, రబ్బర్, ఫైబర్ సహా ఆధునిక అత్యాధునిక డోర్ మ్యాట్‌లు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. కానీ వర్షా కాలంలో వర్షపు నీటిని పీల్చుకునే డోర్ మ్యాట్ లతో పాటు వివిధ డిజైన్ల డోర్ మ్యాట్ ల ఎంపిక ఉంటే మంచిది. అంతే కాకుండా ఫ్లోర్ మ్యాట్‌లలో ఆక్వాట్రాప్ మ్యాట్‌లను ఎంచుకోవడం మంచిది. ఇది తేమను గ్రహిస్తుంది.

**వాల్ హుక్స్....**

వర్షా కాలం కావడంతో తడి రెయిన్‌కోట్‌లు, గొడుగులు తెచ్చి ఇంటింటా పెడితే ఇల్లు పాడవుతుంది. అందంగా కనిపించడం ఉండదు. అందువలన ఈ సమయంలో గోడ హుక్స్ ఉపయోగంలోకి వస్తాయి. అనేక రకాల హుక్స్ అందుబాటులో ఉన్నాయి కాబట్టి సరైనదాన్ని కొనుగోలు చేయడం ద్వారా ఇంటిని శుభ్రంగా ఉంచుకోవచ్చు. అలాగే ఇంటి అందం చెక్కుచెదరకుండా ఉంటుంది.

**ఆర్గనైజింగ్‌గా ఉండటం ముఖ్యం...**


ఇంట్లో వస్తువులను చక్కగా అమర్చుకోవడం ముఖ్యం. వస్తువులను చక్కగా అమర్చండి. ఇది ఇల్లు చక్కగా కనిపించేలా చేస్తుంది. ఉపయోగించిన తర్వాత పదార్థాలను ఒకే చోట ఉంచడం ఇంటి సభ్యులకు అలవాటు చేయండి. వస్తువుల సరైన అమరిక ఇంటి రూపాన్ని మారుస్తుంది.

**పూలమొక్కలతో ఎంతో ఆహ్లాదం...**


ఇంటి ముందు పూల తోటను సంరక్షించడానికి ఇది మంచి సమయం. ఈ సీజన్ మొక్కలు లేకుండా కుండలను నాటడానికి లేదా పూల మొక్కలను నాటడానికి అనువైనది. అలాగే పెరిగిన మొక్కలను కత్తిరించి శుభ్రంగా ఉంచాలి. ఇది మీ ఇంటి ముందు అందాన్ని పెంచుతుంది.

**బాల్కనీ చాలా స్పెషల్...**

ఇంటి ముందు బాల్కనీ ఉంటే దానిని కూడా పూలతో అందంగా అలంకరించుకోవచ్చు. పూల కుండీలను పైన లేదా చిన్న మొక్కలకు వేలాడదీయవచ్చు. ఇది ఇంటి చుట్టూ పచ్చటి వాతావరణాన్ని సృష్టిస్తుంది.







# మెంతులతో ఇన్ని ప్రయోజనాలా..

మెంతులు.. చూడడానికి ఇంతే ఉన్నా.. వాటిని తింటే మాత్రం బోలెడు ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఔషధ లక్షణాలు, ఆరోగ్య ప్రయోజనాల కోసం శతాబ్దాలుగా వీటిని ఉపయోగిస్తున్నారు. ఈ చిన్న, ముదురు పసుపు రంగు విత్తనాలు మీ ఆరోగ్యంలోని వివిధ అంశాలను మెరుగుపరచడంలో సహాయపడే పోషకాలతో నిండి ఉంటాయి. అవేంటో మీకోసం..

**పోషకాలు సమృద్ధిగా:**

మెంతులు ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, రాగి వంటి విటమిన్లతో పాటు అనేక ఖనిజాలకు మంచి మూలం. వీటిలో ప్రోటీన్, ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటాయి. ఇవి మీ ఆహారంలో పోషకమైన అదనంగా ఉంటాయి.

**జీర్ణక్రియకు తోడ్పడుతుంది:**

మెంతి గింజలలో కరిగే పీచు ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. ఇవి మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి అలాగే ఉబ్బరం తగ్గించడానికి సహాయపడతాయి.

**రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది:**

మధుమేహం ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మెంతులు సహాయపడతాయని తేలింది. అవి ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచగల లక్షణాలను కలిగి ఉంది. వీటిని తినడం ద్వారా భోజనం తర్వాత రక్తంలో చక్కెర పెరుగుదలను తగ్గించగల సమ్మేళనాలను కలిగి ఉంటాయి.

**వాపును తగ్గిస్తుంది:**

మెంతి గింజలలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఆర్థరైటిస్, ఇన్ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి వంటి పరిస్థితులు ఉన్నవారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

**గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:**

మెంతులు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం, గుండె పనితీరును మెరుగుపరచడం వంటి గుండె ఆరోగ్యకరమైన ప్రయోజనాలను కలిగి ఉన్నాయని కనుగొనబడింది. ఇవి ఎల్డిఎల్ (చెడు) కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

మెంతి గింజలను మీ ఆహారంలో చేర్చడం సులభం. మీరు వాటిని సలాడ్లు, సూప్లు లేదా కూరలలో చల్లుకోవచ్చు. లేదా వాటిని టీగా తయారు చేయవచ్చు. అయితే, ఇతర ఆహారాలు లేదా సప్లిమెంట్ల మాదిరిగానే ప్రతికూల ప్రభావాలను నివారించడానికి మెంతి గింజలను మితంగా తీసుకోవడం చాలా అవసరం.





# మీకు చుండ్రుందా..? బిర్యానీ ఆకులతో చెక్ పెట్టండి

ప్రస్తుతం చుండ్రు సర్వసాధారణ సమస్యగా మారిపోయింది. నీటి కాలుష్యం, వాయు కాలుష్యం, కెమికల్స్‌తో కూడిన షాంపూలు వాడడం కారణం ఏదైనా.. చాలా మందిని చుండ్రు వేదిస్తోంది. దీంతో చుండ్రును తగ్గించుకోవడానికి మార్కెట్లో లభించే రకరకాల షాంపూలను, నూనెలను ఉపయోగిస్తుంటారు. అయితే ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా ఉపశమనం లభించకపోతే బిర్యానీ ఆకులతో నేచురల్ చిట్కా పాటిస్తే.. చుండ్రు ఇట్టే పరార్ అవుతుంది. ఇంతనీ చుండ్రును, బిర్యానీ ఆకులతో ఎలా తరిమి కొట్టేచ్చునేగా మీ సందేహం. అయితే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే.

సాధారణంగా బిర్యానీ ఆకులు వంటకానికి రుచిని తీసుకురావడానికి ఉపయోగపడుతుందని తెలిసిందే. అయితే బిర్యానీలోని కొన్ని ఔషధ గుణాలు చుండ్రు సమస్యను దూరం చేస్తాయని మీకు తెలుసా.? అవును బిర్యానీ ఆకుల ద్వారా కేవలం చుండ్రు మాత్రమే కాకుండా.. తలపై ఉండే వాపు, దురద, దద్దుర్లు, పొడి బారడం వంటి సమస్యలను దూరం అవుతాయి. ఇంతకీ బిర్యానీ ఆకులతో హెయిర్ ప్యాక్‌ను ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

ఇందుకోసం ముందుగా.. కొన్ని బిర్యానీ ఆకులను తీసుకొని, కొన్ని నీళ్లు పోసుకొని బాగా మరిగించాలి. ఆకులు పూర్తిగా మరిగిన తర్వాత, చల్లార్చి బిర్యానీ ఆకులను మిక్సీ పట్టుకోవాలి. అలాగే అందులో.. కాస్త వేప ఆయిల్ లేదా అలోవెరా జెల్, ఉసిరి పొడి లాంటివి యాడ్ చేసి మిక్స్ చేయాలి. అనంతరం ఈ మిశ్రమాన్ని తలకు బాగా పట్టించాలి. ఇలా ఓ ఐదు నిమిషాలు మసాజ్ చేసిన తర్వాత పావుగంట పాటు ఆరబెట్టాలి.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.